Follow: @ANNTELUGU

23-05-2025

ANN తెలుగు

# మహా పత్రిక

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 170 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## భలే.. భలే

ఏఐ ఇండియన్ పొలిటికల్ లీడర్స్

ప్రెట్టీ లిటిల్ బేబీ సాంగ్ ఇండియాలో ట్రెండింగ్

వివరాలు 4లో

టాప్ న్యూస్

### నేను పదిరోజుల క్రితమే చెప్పా

- ఎమ్మెల్సీ కవిత లేఖపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి రియాక్షన్
- బీఆర్ఎస్‌లో నాలుగు స్తంభాలాట
- వారసుడిగా కేటీఆరే.. ఆస్తులూ కేటీఆర్ కేనా అన్నది పంచాయతీ



02

### ఆ లేఖ కవిత రాయలేదు


- అది సీఎం రేవంత్ రెడ్డే క్రియేట్ చేశారు
- బీఆర్ఎస్‌ను అస్థిరపరిచే కుట్ర
- ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ఆరోపణ




02


### కవిత లేఖతో బీఆర్ఎస్ వీక్

- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అనే అనుమానంతోనే..
- పదేళ్లు సరిగా పాలన చేయలేదని కేటీఆర్ చెల్లెలు చెప్పింది
- ఈ లేఖ కవిత ఒక్కరే రాసినట్లు లేదు.. సీనియర్స్ అందరూ రాశారు
- కవిత లేఖపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రియాక్షన్



02





# మై డియర్ డాడీ

## కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ

మీరు తప్పు చేశారు డాడీ.. బీజేపీని విమర్శించడం లేదు

సీనియర్ లీడర్లతో ఎందుకు మాట్లాడించలేదు?

వక్ఫ్ బిల్లు గురించి ఎందుకు మాట్లాడలేదు?

బీసీలకు 42శాతం.. ఎస్సీ రిజర్వేషన్లపై ఎందుకు మాట్లాడలేదు?

ఇంకా పాత ఇన్ ఛార్జిలదే పెత్తనమా? మరి ఉద్యమకారుల పరిస్థితి ఏంటి?

పాజిటివ్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ 6 పేజీల లేఖాస్త్రం

మై డియర్ డాడీ అంటూ బీఆర్ఎస్ పార్టీ పోకడలపై తన అభిప్రాయాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుండబద్దలు కొట్టారు. గత కొద్దిరోజులుగా జరుగుతున్న ప్రచారాన్ని నిజం చేస్తూ కవిత గులాబీదళపతి కేసీఆర్ కు రాసిన లేఖ వైరల్ గా మారింది. ఆరు పేజీల లేఖలో కేసీఆర్ చేసిన పనుల్లో నచ్చింది రైటని.. నచ్చనిది నెగిటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ కార్యకర్తల ఆవేదనను కేసీఆర్ ముందు లేఖ రూపంలో ఉంచారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ లేఖ పెద్ద సంచలనం కాగా, కేసీఆర్ ను కలవనీయకపోవడం వల్లే కవిత లేఖ రూపంలో తన అభిప్రాయాలను వెల్లడించిందని చెబుతున్నారు. - మహా, హైదరాబాద్



03

## ఘనంగా ఆవిర్భావ వేడుకలు

### జూన్ 2న పరేడ్ గ్రౌండ్‌లో ఉత్సవాలు

- సమన్వయం కోసం శాఖల వారిగా నోడల్ అధికారుల నియామకం
- వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్




03

## మావోయిస్టు కొత్త దళపతి ఎవరు

- ఇంటెలిజెన్స్ రాడార్లో రెండు పేర్లు
- తెరపైకి తిప్పిరి తిరుపతి, మల్లోజుల వేణుగోపాలరావు

వివరాలు 3లో



### ప్రభాకర్ రావు ఇంటికి నోటీసులు

## అతికించిన పోలీసులు

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం
- జూన్ 20లోపు వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాలని ఆదేశం
- లేకపోతే ఆస్తుల జప్తునకు అవకాశం



03



## రాష్ట్రంలో కమీషన్ల పాలన

### కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీ.. బిజీ

30 శాతం కమీషన్ లేనిదే ఫైల్‌లు కదులుతలేవని చెప్తున్నరు

చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు

రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు

కుర్చీని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు పంపుతుండు

ఢిల్లీలో రాహుల్ ఖాతాలో నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్

కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

02

### మహిళల సిందూరాన్ని చెరిపిన వారిని

# మట్టిలో కలిపేశాం

ఆపరేషన్ సిందూర్ పట్ల దేశ ప్రజలంతా గర్వపడుతున్నారు. త్రివిధ దళాలు చక్రవ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. మన మహిళల సిందూరం చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేశాం. పహల్గాం ఘటనకు జవాబుగా 22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను మట్టుబెట్టాం. మన సాయుధ దళాలు పాక్‌ను మోకాళ్ల మీద నిలబెట్టాయి. భారత్‌లో రక్తపుటేర్లు పారించినవాళ్లను ముక్కలు ముక్కలు చేశాం. ఆపరేషన్ సిందూర్ న్యాయానికి కొత్త రూపం. సమర్థ భారత రౌద్ర రూపం. ఉగ్రదాడి జరిగితే, మన సమాధానం ఇలాగే ఉంటుంది. ఉగ్రవాదులకు ఇకపై ఇలాంటి జవాబే దక్కుతుంది

### నా నరాల్లో సింధూరం మరుగుతోంది

ఇక్కడ మోదీ ఉన్నారని పాక్ మరిచిపోయింది

త్రివిధ దళాలు చక్రవ్యూహాలతో ఉక్కిరిబిక్కిరి చేశాయి: ప్రధాని మోదీ

దేశవ్యాప్తంగా 103 అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభించిన ప్రధాని



వివరాలు 2లో



# నేను పదిరోజుల క్రితమే చెప్పా

- ఎమ్మెల్సీ కవిత లేఖపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి రియాక్షన్
- బీఆర్ఎస్ లో నాలుగు స్తంభాలాట
- వారసుడిగా కేటీఆరే.. ఆస్తులూ కేటీఆర్ కేనా అన్నది పంచాయతీ

**హైదరాబాద్, మహా:** కవిత కెసిఆర్ కి లెటర్ రాసిందని అది తొందరలో బయటకు వస్తుందని పది రోజుల క్రితమే తాను చిట్ చాట్ లో చెప్పానని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి చెప్పారు. టిఆర్ఎస్ లో నాలుగు స్తంభాలాట నడుస్తున్నదని, అమలు కాని డిమాండ్లతో పంచాయితీ పెట్టుకొని బయటికి వెళ్లినట్లు స్పష్టంగా అర్ధమవుతోందన్నారు. ఒకవేళ ఎంపిటిసిలు హైకమాండ్ కాకుండా ఇన్చార్జిలకు ఇస్తారు అన్నప్పుడే ఆమెకు పొగ పెట్టారని ఆమెను బయటకు పంపే ప్రయత్నం జరుగుతున్నదని అన్నారు. బయటికి పోవడానికి సిద్ధమైందని వేరే దుకాణం ఓపెన్ చేస్తుందని స్పష్టంగా లేఖలో తెలుస్తున్నదని, ఇదంతా అవినీతి సొమ్ము పంపకాల్లో జరిగిన పంచాయతీనే అన్నారు. పదవులు అన్నకి ఆస్తులు అన్న కేనా, నా జాగృతి కూడా టిఆర్ఎస్ అధికారంలోకి రావడానికి పనిచేసిందని కవిత చెబుతున్నారని, టిఆర్ఎస్ వారసుడిగా కేటీఆరే.. అవినీతి ఆస్తులు కూడా కేటీఆర్ కే నా..? అన్న పంచాయతీ తీవ్రంగా ఉందని, నాలుగు స్తంభాలలో ఒక స్తంభం బయటికి వచ్చిందని, వచ్చే లోకల్ బాడీ ఎన్నికల్లో ఆమె వర్గాన్ని దించబోతున్నదన్నారు.




# కవిత లేఖతో బీఆర్ఎస్ వీక్

- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటే అనే అనుమానంతోనే..
- పదేళ్లు సరిగా పాలన చేయలేదని కేటీఆర్ చెల్లెలు చెప్పింది
- ఈ లేఖ కవిత ఒక్కరే రాసినట్లు లేదు.. సీనియర్స్ అందరూ రాశారు
- కవిత లేఖపై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి రియాక్షన్

**మహా:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖపై కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. కల్వకుంట్ల కవిత లేఖతో బీఆర్ఎస్ పార్టీ వీక్ అయినట్లు తేలిపోయిందని విమర్శించారు. దీంతో బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటే అన్న అనుమానం కవితకూ ఉందని వ్యాఖ్యానించారు. కేసీఆర్, కేటీఆర్ దీని మీద ప్రజలకు స్టాండ్ తెలియజేయాలని డిమాండ్ చేశారు. కేటీఆర్‌కు పార్టీ పట్టాభిషేకం చేయడంతో కవిత, హరీశ్ రావులతో ఆందోళన కనిపిస్తుందన్నారు. కవితని జైలు పాలు చేసిన బీజేపీ గురించి ఒక్క నిమిషం కేసీఆర్ మాట్లాడటంపై ఆమె ఆవేదనకన పడుతుందని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న అనుమానం కవిత ఆత్మగౌరవం దెబ్బతిన్నట్లు కనిపిస్తుందన్నారు. అయితే ఈ లేఖ కవిత ఒక్కరే రాసినట్లు లేదని, సీనియర్స్ అందరూ కలిసి రాసినట్లు ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లు సరిగా పాలన చేయలేదని కేటీఆర్ చెల్లెలు కవిత చెప్పిందని అన్నారు. ఇంటి గుట్టు బయటకు రాకుండా కేటీఆర్ తన బావ హరీశ్ రావు ఇంటికెళ్లారని తెలిపారు. కాళేశ్వరం బ్రహ్మాండమైన ప్రాజెక్ట్ అని, మాజీ సీఎం కేసీఆర్ అంత పెద్ద ఇంజనీర్ దేశంలో లేరని కేటీఆర్ అనడం చాలా విడ్డూరంగా ఉందని విమర్శించారు. అనంతరం కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. భూగోళంలో కాళేశ్వరం లాంటి ప్రాజెక్ట్ లేదని కేటీఆర్ గొప్పలు చెబుతున్నారని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై నాగం జనార్ధన్ రెడ్డి వేసిన కేసులో ఇచ్చిన తీర్పును కాళేశ్వరం ప్రాజెక్టుకు కేటీఆర్ ముడిపెడుతున్నారని చెప్పారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులో అవినీతి జరిగిందని సీబీఐ విచారణ చేయాలని నాగం జనార్ధన్ రెడ్డి గతంలో అడిగారని గుర్తు చేశారు.



# మహిళల సిందూరాన్ని చెరిపిన వారిని మట్టిలో కలిపేశాం



> ఆపరేషన్ సిందూర్ పట్ల దేశ ప్రజలంతా గర్వపడుతున్నారు. త్రివిధ దళాలు చక్రవ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. మన మహిళల సిందూరం చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేశాం. పహల్గాం ఘటనకు జవాబుగా 22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను మట్టుబెట్టాం. మన సాయుధ దళాలు పాక్‌ను మోకాళ్ల మీద నిలబెట్టాయి. భారత్‌లో రక్తపుటేర్లు పారించినవాళ్లను ముక్కలు ముక్కలు చేశాం. ఆపరేషన్ సిందూర్ న్యాయానికి కొత్త రూపం. సమర్థ భారత రౌద్ర రూపం. ఉగ్రదాడి జరిగితే, మన సమాధానం ఇలాగే ఉంటుంది. ఉగ్రవాదులకు ఇకపై ఇలాంటి జవాబే దక్కుతుంది

## నా నరాల్లో సింధూరం మరుగుతోంది

## ఇక్కడ మోదీ ఉన్నారని పాక్ మరిచిపోయింది

### త్రివిధ దళాలు చక్రవ్యూహాలతో ఉక్కిరిబిక్కిరి చేశాయి: ప్రధాని మోదీ

### దేశవ్యాప్తంగా 103 అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభించిన ప్రధాని

**జాతీయ బ్యూరో, మహా**

ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను తుదముట్టించినట్లు ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. తమ ప్రభుత్వం త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చినట్లు ప్రధాని తెలిపారు. మన మహిళల సిందూరాన్ని చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేసినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లో అత్యాధునికంగా తీర్చిదిద్దిన 103 అమృత్ భారత్ స్టేషన్లను రాజస్థాన్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ఆపరేషన్ సిందూర్ పట్ల దేశ ప్రజలంతా గర్వపడుతున్నారు. త్రివిధ దళాలు చక్రవ్యూహాలు పన్ని శత్రువులను ఉక్కిరిబిక్కిరి చేశాయి. మన మహిళల సిందూరం చెరిపేసిన వాళ్లను మట్టిలో కలిపేశాం. పహల్గాం ఘటనకు జవాబుగా 22 నిమిషాల్లోనే ఉగ్రవాదులను మట్టుబెట్టాం. మన సాయుధ దళాలు పాక్‌ను మోకాళ్ల మీద నిలబెట్టాయి. భారత్‌లో రక్తపు టేర్లు పారించినవాళ్లను ముక్కలు ముక్కలు చేశాం. ఆపరేషన్ సిందూర్ న్యాయానికి కొత్త రూపం. సమర్థ భారత రౌద్ర రూపం. ఉగ్రదాడి జరిగితే, మన సమాధానం ఇలాగే ఉంటుంది. ఉగ్రవాదులకు ఇకపై ఇలాంటి జవాబే దక్కుతుంది' అని ప్రధాని మోదీ తెలిపారు.

**ఈ రైల్వే స్టేషన్లకు ప్రజలే యజమానులు**

'ఇక్కడికి కర్ణిమాత ఆశీస్సులు తీసుకుని వచ్చా. గత 12 ఏళ్లుగా దేశంలో ఆధునిక మౌలిక సదుపాయాలు కల్పించే మహాయజ్ఞం జరుగుతోంది. గతంలో కంటే ఆరు రెట్లు ఆధికంగా మౌలిక సదుపాయాలపై ఖర్చు చేస్తున్నాం. కశ్మీర్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్ వరకు మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నాం. గతంలో రైల్వే స్టేషన్లు ఎలా ఉండేవి, ఇప్పుడెలా ఉన్నాయో ఆలోచించండి. అమృత్ భారత్ స్టేషన్లను ఆయా ప్రాంతాల ప్రత్యేకతలతో నిర్మించాం. ఈ రైల్వే స్టేషన్లకు ప్రజలే యజమానులు. శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత కూడా ప్రజలదే' అని మోదీ చెప్పారు.

**103 రైల్వేస్టేషన్లలో.. అమృత్**

దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాల్లోని 86జిల్లాల్లో అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ఆధునీకరించిన 103 రైల్వేస్టేషన్లను ప్రధాని రాజస్థాన్‌లోని బీకానేర్‌లో జెండా ఊపి వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితమిచ్చారు. తెలంగాణలో బేగంపేట, కరీంనగర్, వరంగల్, ఏపీలో సూళ్లూరుపేట రైల్వేస్టేషన్లు ఉన్నాయి. యూపీలో 19, గుజరాత్‌లో 18, మహారాష్ట్రలో 15, రాజస్థాన్‌లో 8 అమృత్ భారత్ స్టేషన్లు ఉన్నాయి. ఆ తర్వాత ప్రధాని మోదీ, పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం రాజస్థాన్‌లో 26వేల కోట్లతో చేపట్టనున్న వేర్వేరు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.



## మోదీ ఉన్నారనేది పాక్ మరిచిపోయింది

'పాకిస్థాన్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు మన ఎంపీలు విదేశాలకు వెళ్లారు. పాకిస్థాన్ నిజ స్వరూపాన్ని మన ఎంపీలు ప్రపంచానికి చాటుతారు. పాక్ ఎప్పుడూ మనతో నేరుగా యుద్ధం చేయలేదు. దొంగదెబ్బ తీయడమే పాకిస్థాన్‌కు తెలుసు. ఇక్కడ మోదీ ఉన్నారనే సంగతి పాకిస్థాన్ మరిచిపోయినట్టుంది. రాజస్థాన్‌లోని ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేయాలని పాక్ ప్రయత్నించింది. కానీ, రాజస్థాన్ ఎయిర్‌బేస్‌ను పాకిస్థాన్ క్షిపణులు తాకలేకపోయాయి. మన వాయుసేన మాత్రం పాక్‌లోని ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేసింది' అని మోదీ అన్నారు.

# రాష్ట్రంలో కమీషన్ల పాలన

## కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీ.. బిజీ

- 30 శాతం కమీషన్ లేనిదే ఫైల్‌లు కదులుతలేవని చెప్తున్నరు
- చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు
- రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు
- కుర్చీని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు పంపుతుండు
- ఢిల్లీలో రాహుల్ ఖాతాలో నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్
- కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు



**మహా:** రాష్ట్రంలో కమీషన్ల పాలన కొనసాగుతున్నదని, కమీషన్ల పనిలో కాంగ్రెస్ నేతలు బిజీగా ఉన్నారని మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. 30 శాతం కమీషన్ లేనిదే ఫైల్‌లు కదులుతలేవని, తమ ప్రభుత్వంలో ఫైల్‌లు కదలాలి అంటే మంత్రుల చెయ్యి తడపాల్సిందేనని కొండా సురేఖ చెప్పారని అన్నారు. కష్టంలో ఉన్న తల్లిలాంటి పార్టీని నమ్ముకొని ఉండే వారే నిజమైన కార్యకర్తలని అన్నారు. అవకాశవాదులే సిగ్గులేకుండా పార్టీ మారుతారని విమర్శించారు. పార్టీ నుంచి పారిపోయిన వారి పేర్లు తీసుకొని వారిని పెద్దోళ్లను చేయొద్దన్నారు. పార్టీ కోసం కొట్లాడేవారికే అధిక ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్మల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ కార్యకర్తలే రేవంత్ పాలనపై మండిపడుతున్నారని, ఇదేం పాలన అంటూ ఆ పార్టీ నాయకులే నిలదీస్తున్నారన్నారు. 'మా ప్రభుత్వంలో మంత్రులు 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారు ఇంకొక కాంగ్రెస్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చెప్పారు. ఈ కమీషన్ల నుంచి దృష్టి మరల్చేందుకే కమిషన్. రెండు లక్షల రుణమాఫీ ఎంతమంది చేశారు?. రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి.. రూ.12 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. రుణమాఫీ ఇచ్చింది పావు వంతే. రాష్ట్రంలో 500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రైతులను పట్టించుకునే పరిస్థితి రాష్ట్రంలో లేదు. వరంగల్ మహాసభ విజయవంతం కాగానే నోటీసుల డ్రామా మొదలుపెట్టారు. కాళేశ్వరం ఒక ఇంజినీరింగ్ మార్వెల్ అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. కాళేశ్వరం విషయంలో నిజం నిలకడగా తేలుతుంది. ఒక బ్యారేజీలో రెండు పగుళ్లు వస్తే ఏదో అయినట్లు చేస్తున్నారు. ఈ కాంగ్రెస్, బీజేపీ దొంగలే మేడిగడ్డ దగ్గర బాంబు పెట్టి పేల్చేశారని నా అనుమానం. పాలమూరులాగే కాళేశ్వరంలోనూ నిజం తెలుస్తుంది. చిల్లిగవ్వ పుట్టడం లేదంటూనే అందాల పోటీలు పెడుతున్నారు. రాష్ట్రం దివాళా తీసిందంటూనే దుబారా ఖర్చులు చేస్తున్నరు. అందాల పోటీలు రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు మధ్య జరుగుతున్నట్టు ఉన్నాయి. మిస్ వరల్డ్ బ్యానర్ల మీద రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు ఫొటోలు చూశా.. వారిలో ఎవరు మిస్ వరల్డ్ పోటీదారులో అర్థం కాలేదు. చార్మినార్ అగ్నిప్రమాదంపై రేవంత్ రెడ్డికి రివ్యూ చేసే సమయం లేదా? అని ప్రశ్నించారు.

**రేవంత్ రెడ్డిలో అపరిచితుడు ఉన్నాడు..**

కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ.. బీఆర్ఎస్ హయాంలో కట్టిన అద్భుత కట్టడాలను అందగత్తెలకు చూపించారు. లక్షన్నర కోట్లు అప్పు చేసి రాష్ట్రంలో చేసిన అభివృద్ధి ఎక్కడ అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. పల్లెలు, పట్టణాలు అభివృద్ధి పథంలో దూసుకుపోయాయి. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికి లబ్ధి జరిగింది. కుర్చీని కాపాడుకోవడానికి రేవంత్ రెడ్డి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు పైసలు పడ్తలేవు.. కానీ ఢిల్లీలో రాహుల్ గాంధీ ఖాతాలో మాత్రం నెల నెలా టకీ టకీమని పడుతున్నాయ్. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరూ దొంగలే.. ఇద్దరినీ నమ్మొద్దు. అప్రమత్తంగా ఉండి.. ఇద్దరినీ ఎండగట్టాలి. తెలంగాణకు గుండె ధైర్యమైన గులాబీ జెండాను మళ్లొక్కసారి మనమే ఎగురవేయాలి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ తగిన బుద్ధి చెప్పాలి. ఎవరికి టికెట్ వచ్చినా ప్రతీ కార్యకర్త తనకే అవకాశం వచ్చినట్టుగా కొట్లాడాలి. మళ్లీ నిర్మల్ జిల్లాలో గులాబీ జెండా ఎగిరేవరకు పోరాడుదాం.' అని కేటీఆర్ అన్నారు. అంతకుముందు మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన కేటీఆర్.. 'రేవంత్ రెడ్డిలో అపరిచితుడు ఉన్నాడు.. ఒకరోజు కాళేశ్వరాన్ని 'కూలేశ్వరం' అంటాడు. రేవంత్ రెడ్డికి భయంకరమైన మానసిక వ్యాధి ఉంది. 'మల్టిపుల్ పర్సనాలిటీ డిసార్డర్' అనే మానసిక రుగ్మతతో ఉన్నాడు. అందుకే ఒకే అంశంపై ఆయన రోజుకోలా మాట్లాడతారు. మరో రోజు కాళేశ్వరంలోని మల్లన్న సాగర్ నుంచి హైదరాబాద్‌కు నీళ్లు తెస్తామంటారు.

# కేటీఆర్ ముందుకు రావాలి

## పాలమూరు ప్రాజెక్ట్‌పై విచారణకు సిద్ధమా?

- కేసు వేసిన నాగం జనార్ధన్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నది తెల్వదా?
- చేసిన అవినీతి మాయమైనట్లు మాట్లాడటం విడ్డూరం
- ధైర్యం ఉంటే కేటీఆర్ ప్రభుత్వానికి లేఖ రాయాలి
- కేటీఆర్‌కు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఛాలెంజ్




**మహా:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై న్యాయస్థానం తీర్పు తమకు అనుకూలంగా ఇచ్చినట్లు, తామంతా నీతిమంతులైనట్లు చెప్పేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. నాడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాగం జనార్ధన్ రెడ్డి ఈ పథకంపై కోర్టులో కేసు వేశారని గుర్తు చేశారు. ఆయన పూర్తి ఆధారాలతో ఆ రోజు న్యాయస్థానంలో కేసు వేశారని స్పష్టం చేశారు. నాగం జనార్ధన్ రెడ్డిని బీఆర్ఎస్‌లో చేర్చుకుని ఆ కేసును నీరుగార్చేలా, వీగిపోయేలా వ్యవహరించారని ధ్వజమెత్తారు. నాగం జనార్ధన్ రెడ్డి ఇప్పుడు బీఆర్ఎస్‌లో ఉన్నారని, అలాంటిది కేసీఆర్‌పై ఎలా కొట్లాడతారని ప్రశ్నించారు. తామంతా నీతిమంతులమని, బీఆర్ఎస్ హయాంలో చేసిన అవినీతి మాయమైనట్లు కేటీఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసి ఏ విచారణ కావాలో అడగాలని కోరారు. ధైర్యం ఉంటే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై సీఐడీ విచారణ కావాలా? జ్యూడిషియల్ విచారణ కావాలా అన్నది ప్రభుత్వానికి కేటీఆర్ లేఖ రాయాలని సవాల్ విసిరారు. అప్పుడు అవినీతి ఏవిధంగా జరిగిందో బట్టబయలవుతుందని స్పష్టం చేశారు. నిజాయితీని నిరూపించుకునేందుకు కేటీఆర్ ముందుకు రావాలని మహేశ్ కుమార్ గౌడ్ ఛాలెంజ్ చేశారు.


# ఆ లేఖ కవిత రాయలేదు

## ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ ఆరోపణ

**హైదరాబాద్, మహా:**

బీఆర్ఎస్ పార్టీలో చీలిక, కేసీఆర్‌కు కవిత లేఖ అని వస్తున్న వార్తలపై ఆ పార్టీ ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్ స్పందించారు. వరంగల్ సభపై ఫీడ్ బ్యాక్ గురించి కవిత కేసీఆర్‌కు లెటర్ రాసింది. ఇది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత 6 పేజీల లేఖ రాసినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలను దాసోజు శ్రావణ్ కుమార్ ఖండించారు. ఆ లెటర్ క్రియేట్ చేశారని ఆయన కొట్టిపారేశారు. కవిత ఆ లెటర్ రాయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీని అస్థిరపరచాలనే ఉద్దేశ్యంతోనే రేవంత్ రెడ్డి క్రియేట్ చేశారని ఆయన అంటున్నారు. బీఆర్ఎస్‌ను దెబ్బ తీయడానికే కాంగ్రెస్ పార్టీ కవిత పేరున ఓ లేఖ సృష్టించింది. ఒకవేళ ఆ లేఖ కవితే రాసి ఉంటే.. ఆమే రిలీజ్ చేసేది అని ఆయన స్పష్టం చేశారు.

# మై డియర్ డాడీ



## కేసీఆర్‌కు కవిత సంచలన లేఖ

మీరు తప్పు చేశారు డాడీ.. బీజేపీని విమర్శించడం లేదు

సీనియర్ లీడర్లతో ఎందుకు మాట్లాడించలేదు?

వక్ఫ్ బిల్లు గురించి ఎందుకు మాట్లాడలేదు?

బీసీలకు 42శాతం.. ఎస్సీ రిజర్వేషన్లపై ఎందుకు మాట్లాడలేదు?

ఇంకా పాత ఇన్ ఛార్జిలదే పెత్తనమా? మరి ఉద్యమకారుల పరిస్థితి ఏంటి?

పాజిటివ్ నెగిటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ 6 పేజీల లేఖాస్త్రం



**మై డియర్ డాడీ అంటూ బీఆర్ఎస్ పార్టీ పోకడలపై తన అభిప్రాయాలను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుండబద్దలు కొట్టారు. గత కొద్దిరోజులుగా జరుగుతున్న ప్రచారాన్ని నిజం చేస్తూ కవిత గులాబీదళపతి కేసీఆర్ కు రాసిన లేఖ వైరల్ గా మారింది. ఆరు పేజీల లేఖలో కేసీఆర్ చేసిన పనుల్లో నచ్చింది రైటని.. నచ్చనిది నెగిటివ్ ఫీడ్ బ్యాక్ అంటూ కార్యకర్తల ఆవేదనను కేసీఆర్ ముందు లేఖ రూపంలో ఉంచారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ లేఖ పెద్ద సంచలనం కాగా, కేసీఆర్ ను కలవనీయకపోవడం వల్లే కవిత లేఖ రూపంలో తన అభిప్రాయాలను వెల్లడించిందని చెబుతున్నారు. - మహా, హైదరాబాద్**

బీజేపీ గురించి సభలో ఇంకా మాట్లాడితే బాగుండేదని కవిత లేఖలో పేర్కొన్నారు . ధూంధాం కార్యకర్తలను ఆకట్టుకోవడంలో విఫలం అయ్యారని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ పై మాట్లాడటం అందరికీ నచ్చిందని పేర్కొన్నారు . పర్సనల్ గా రేవంత్ రెడ్డి పేరు తీసి తిట్టకపోవటం హుందాగా అనిపించిందన్నారు. ఉర్దూ, వక్ఫ్ బిల్లుపై మాట్లాడకపోవటం బాధాకరమన్నారు. బీసీలకు 42 శాతం అంశాన్ని విస్మరించారని తండ్రికి గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. మీటింగ్ లో తెలంగాణ ఉద్యమ కారులకు సదుపాయాలు కల్పించలేదని చాలా నియోజకవర్గాల నుంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందని పేర్కొన్నారు. పాత ఇంచార్జ్ ల ద్వారానే లోకల్ బాడీ ఎన్నికల్లో బీ ఫామ్ లు ఇస్తారన్న ప్రచారం సాగుతోందన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులకు రాష్ట్ర పార్టీ మాత్రమే బి ఫామ్ ఇవ్వాలని కవిత సూచించారు . 2001 నుంచి మీతో నడిచిన వారికి సిల్వర్ జూబ్లీ సభలో మాట్లాడే అవకాశం ఇస్తే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం, గీతం గురించి మెన్షన్ చేస్తారని ప్రజలు ఎదురు చూశారన్నారు. ఇంకా పంచ్ ఉంటుందని కేడర్ ఎదురు చూశారన్నారు కవిత. కానీ కేడర్, లీడర్లు అంతా మీటింగ్ తో సంతృప్తి చెందారన్నారు. పోలీసులకు వార్నింగ్ ఇవ్వడంపై కూడా కేడర్ లో హర్షం వ్యక్తం అయ్యిందన్నారు.

## కవిత లేఖాస్త్రం

**నెగటివ్ అంశాలు**

1.సభలో బిజెపి ని టార్గెట్ ఎందుకు చేయలేదు?
2.వక్ఫ్ బిల్లు పై ఎందుకు మాట్లాడలేదు?
3.SC వర్గీకరణ పై ఎందుకు మాట్లాడలేదు?
4.బిసి 42% రిజర్వేషన్ గురించి ఎందుకు మాట్లాడలేదు?
5.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయలేదు?
6.బి ఫార్మ్స్ మీరు స్వయంగా ఎందుకు ఇవ్వడం లేదు?
7.క్యాడర్ తో మీరు ఎందుకు మాట్లాడటం లేదు?
8.కాంగ్రెస్ కు పోటీ మన నేతలే బిజెపి అని చెబుతున్నారు మీకు తెలుసా?
9.నేను అరెస్ట్ అయ్యాకనే పార్టీ పరువు పోయిందని మీరు నమ్ముతున్నారా?
10.ఉద్యమ నేతలను ఎందుకు పట్టించుకోవడం లేదు?
11.అందరూ అనుకుంటున్నట్లుగా బిఆర్ఎస్, బిజెపి పొత్తు వుంటుందా?
12.కొందరితోనే అందుబాటులో వుంటున్నారు ఎందుకు?
13.హరీష్ రావు కట్అవుట్ వరంగల్ సభలో ఎందుకు పెట్టలేదు?

**పాజిటివ్ అంశాలు**

1. వరంగల్ సభ క్యాడర్ కు భరోసా ఇచ్చింది
2. మావోయిస్టు లపై జరుగుతున్న కగార్ ఆపరేషన్ ఖండించారు సంతోషం
3. రేవంత్ రెడ్డి తిడుతున్నా మీరు ఒక్కమాట అనలేదు ఆయన్ని. హుందాగా ఉన్నారు బావుంది
4. అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత ఏర్పడిందని చెప్పడం లీక్ చేసిందెవరు?

మే 2 న తన తండ్రి కేసీఆర్ కు ఎమ్మెల్సీ కవిత రాసిన ఆరు పేజీల లేఖ ఆమె అమెరికా వెళ్లిన తర్వాత అది కూడ ఆమె తెలంగాణకు తిరిగి వస్తున్న సమయంలో లీక్ కావడంలో ఉన్న ఆంతర్యమేంటన్న చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతోంది. ఇంతకు లీక్ చేసిందెవరు? ఈ లెటర్ కల్వకుంట్ల కుటుంబంలో నడుస్తున్న ఆధిపత్య పోరుకు నిదర్శనమా...!? లేఖ రాజకీయ ప్రత్యర్థులకు లేఖ చిక్కిందా? ఏం జరిగింది? అంతా అంతపుర రహస్యం.

## వ్యూహాత్మకం

**కవిత లేఖకు రెండు వైపులా పదును**

- బీసీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలను విస్మరించారని హైలెట్
- సామాజిక న్యాయానికి మొదటినుండీ అంబాసిడర్ గా కవిత
- బీఆర్ఎస్ బీజేపీ పొత్తును హైలెట్ చేసిన కవిత
- లేఖను సభ వరకే పరిమితం చేసిన కవిత
- క్యాడర్ నుండి ఫీడ్ బ్యాక్ అంటూ క్షేత్రస్థాయి క్యాడర్ మనసులో మాట చెప్పిన నేత
- గులాబీ పార్టీలో కవిత కల్లోలం

గులాబీపార్టీలో కవిత లేఖ కల్లోలం రేపింది. కవిత వ్యూహాత్మకంగా సంధించిన ప్రశ్నలు కిందిస్థాయి క్యాడర్ మనసు గెలుచుకోగా, బహిరంగంగా వ్యక్తం చేయడం పార్టీకి నష్టమన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అయినా కవిత లేఖ రాసిన తీరు.. కవిత కత్తికి రెండు వైపులా పదును ఉందన్నట్లుగా ఉంది. లేఖను కేవలం సభ వరకే పరిమితం చేసిన కవిత.. ఇంకా పార్టీ పెద్దలకు ఆప్షన్ ఇచ్చింది. తనను విస్మరిస్తే తన దారి రహదారే అన్నట్లుగా తేల్చిచెప్పింది. పార్టీలో ప్రాధాన్యం ఇవ్వకుండా అవమానిస్తే.. తప్పులు ఎత్తిచూపుతూనే ఉంటానని తేల్చిచెప్పింది. సామాజిక న్యాయానికి మొదటినుండీ అంబాసిడర్ గా వ్యవహరించిన కవిత తాను మొదటి నుండీ అన్నీ పోరాడి సాధించుకుంది. లేఖలో బిసి, ఎస్సీ, మైనారిటీ వర్గాలను ప్రస్తావించడంతో పాటు బిజెపితో బిఆర్ఎస్ పొత్తు అంశాన్ని కూడా ప్రస్తావించింది. ఇన్ ఛార్జిల పెత్తనంపై కిందిస్థాయి క్యాడర్ లో ఉన్న ఆందోళనను కూడా ప్రస్తావించడం ద్వారా అవసరమైతే తాను పార్టీ పెడితే కిందిస్థాయి క్యాడర్ ను ఆకర్షించేందుకు మార్గం సుగమం చేసుకుంది. లేఖను సభ వరకే పరిమితం చేసిన కవిత తనపై కేటీఆర్ క్యాంప్ విరుచుకుపడితే మరిన్ని అంశాలతో బయటకు వచ్చే అవకాశముంది. లేఖ ద్వారా అంతర్గతంగా కవిత తనలో గూడుకట్టుకున్న అసంతృప్తిని సూటిగా సంధించింది. బిఆర్ఎస్ పార్టీ ముట్టుకోని అనేక అంశాలను కవిత తన కార్యాచరణ ద్వారా చేసి బలహీనవర్గాల ఎజెండా ప్రస్తావించే నేతగా పేరు తెచ్చుకుంది. పూలే విగ్రహం కోసం కవిత గట్టిగా పోరాడింది. బిసి రిజర్వేషన్ల అంశంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించింది. బిజెపి వ్యతిరేక స్టాండ్ తీసుకుంటున్నట్లు సూటిగా తేల్చిపడేసింది. మొత్తంగా కవిత పార్టీని నొప్పించకుండా, అదే సమయంలో బయటికి వెళ్తే తన ఎజెండా ఎలా ఉంటుందో కూడా స్పష్టం చేసినట్లయింది. సామాజిక న్యాయ ఎజెండాతో కవిత కొత్త రాజకీయ ప్రయాణానికి బాటలు వేసుకుంది.

# ఘనంగా ఆవిర్భావ వేడుకలు

## జూన్ 2న పరేడ్ గ్రౌండ్‌లో ఉత్సవాలు

### సమన్వయం కోసం శాఖల వారిగా నోడల్ అధికారుల నియామకం

### వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్



**మహా :** జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని ఉన్నతాధికారులను సీఎస్ ఆదేశించారు. ఈ వేడుకలకు కావలసిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు గురువారం ఉన్నతాధికారులతో సచివాలయంలో సమావేశమై సమీక్షించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు సీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి ముందుగా గన్ పార్క్ ను సందర్శించి తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన అనంతరం పరేడ్ గ్రౌండ్ వేడుకల్లో పాల్గొంటారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు సీఎస్ దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లపై ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారి నియమించి సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రముఖులు ప్రయాణించే మార్గాలలో అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పరేడ్ గ్రౌండ్ కు వచ్చే వాహనాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు. వర్షాలను దృష్టిలో పెట్టుకొని వాటర్ ప్రూఫ్ షామియానాలు, బారికేడింగ్, సైనేజెస్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ శాఖను ఆదేశించారు. సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనుల నిర్వహణతోపాటు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సాంస్కృతిక శాఖను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని దీంతో పాటు జనరేటర్ బ్యాకప్ కూడా ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖకు సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు లైవ్ టెలికాస్ట్ ఏర్పాట్లు చేయాలని సమాచార శాఖ కమిషనర్ ను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. డిజిపి జితేందర్, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, సమాచార పౌర సంబంధాల కమిషనర్ హరీష్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర పోలీసు ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

### ప్రభాకర్ రావు ఇంటికి నోటీసులు అతికించిన పోలీసులు

### జూన్ 20 లోపు వ్యక్తిగతంగా తోక్టులో హాజరు కావాలని ఆదేశం

### లేకపోతే ఆస్తుల జప్తునకు అవకాశం

**మహా :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇంటికి సిట్ టీమ్ గురువారం నోటీసులు అంటించింది. ప్రభాకర్ రావును ప్రొక్లయిమ్డ్ అఫెండర్‌గా ప్రకటించాలని నాంపల్లి కోర్టును పోలీసులు కోరారు. దీనికి సంబంధించి జనవరిలో పోలీసులు పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన న్యాయస్థానం రెండు రోజుల క్రితం కీలకమైన ఆదేశాలు ఇచ్చింది. ప్రభాకర్ రావు గడువులోపు న్యాయస్థానం ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. కోర్ట్ ఇచ్చిన గడువులోపు హాజరు కాకుంటే ప్రకటిత నేరస్తుడిగా ప్రకటిస్తామని కోర్టు తెలియజేసింది. ప్రభాకర్‌రావు ప్రకటిత నేరస్తుడిగా ప్రకటిస్తే ఆయన స్థిర, చర ఆస్తులను జప్తు చేసే అవకాశం ఉంది. జూన్ 20 లోపు వ్యక్తిగతంగా న్యాయస్థానం ముందు హాజరుకావాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో గురువారం తారామతిలోని ప్రభాకర్ రావు ఇంటికి పోలీసులు చేరుకున్నారు. అయితే ఇంట్లో ఎవరూ లేకపోవడంతో వ్యక్తిగతంగా హాజరుకావాలంటూ ఇంటికి పోలీసులు నోటీసులు అంటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నారు. అందులో భాగంగా పోలీసుల విచారణలో కీలకమైన అంశాలు వెలుగు చూశాయి. ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన తర్వాత ప్రభాకర్ రావు అమెరికాలో తలదాచుకున్నాడు. దీంతో సీబీఐకి తెలంగాణ సీఐడీ లేఖ రాసింది. దీనిపై స్పందించిన సీబీఐ.. ఇంటర్‌పోల్ సాయంతో రెడ్ కార్నర్ నోటీసును జారీ చేసింది. అయినప్పటికీ ప్రభాకర్ రావు అమెరికా నుంచి ఇండియాకు రాలేదు. దీంతో ఆయన పాస్‌పోర్టును కూడా సస్పెండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ప్రభాకర్ రావు విచారణకు రాకుండా దుమ్మాకొడుతూ వచ్చారు. మరోవైపు నాంపల్లి కోర్టు గతంలో ప్రభాకర్ రావుకు నాన్ బెయిలబుల్ వారెంట్ ఇచ్చింది. దాన్ని తెలంగాణ హైకోర్టులో ప్రభాకర్ రావు సవాల్ చేయగా అక్కడ కూడా అతడికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. కొద్దిరోజుల క్రితమే ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ తెలంగాణ హైకోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ హైకోర్టు కూడా ప్రభాకర్ రావుకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు దారులన్నీ మూసుకు పోయాయని చెప్పుకోవచ్చు. దీంతో కచ్చితంగా పోలీసుల విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాల్సి ఉంది. ఒకవేళ కోర్టు ఇచ్చిన గడువులోపు విచారణకు ప్రభాకర్ రావు హాజరుకాకపోతే తదుపరి చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కవిత చెప్పినవన్నీ పచ్చి నిజాలు

## ఆమె లేఖతో లుకలుకలు బయటపడ్డాయి

### భవిష్యత్తులో బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకోబోతున్నాయ్..

### కేసీఆర్ ఏకపక్ష పోకడలను సొంత కూతురే తప్పుపడుతోంది

### కేటీఆర్.. ముందు నీ ఇల్లు సరిదిద్దుకో.. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు

**మహా:** రాజకీయాల్లో సంచలనం సృష్టించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కవిత రాసిన లేఖతో లుకలుకలు బయటపడ్డాయని, బీఆర్ఎస్‌లో ముసలం తారాస్థాయికి చేరిందని అన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ కలిసి పనిచేస్తోందని తాము చాలాకాలంగా చెబుతున్న మాటలను కవిత సమర్థించారని అన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి కేసీఆర్ సిద్ధమవుతున్నారని కవిత చెప్పకనే చెప్పిందన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీపైన పల్లెత్తు మాట మాట్లాడకుండా కేసీఆర్ వ్యవహరించిన తీరును కవిత కడిగి పారేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకోబోతున్నాయని కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ బలహీనపడటం వల్లనే బీజేపీతో పొత్తుకు ప్రయత్నిస్తున్నట్లు కవిత అంగీకరించారని చెప్పారు. కవిత పచ్చి నిజాలు చెప్పారని, తాము కూడా చాలా కాలంగా చెబుతున్నామని వెల్లడించారు. బీఆర్ఎస్‌లో కేసీఆర్ నియంతృత్వ వైఖరీని కూడా కవిత నిలదీశారన్నారు. పార్టీ రజతోత్సవ వేడుకల్లో కేసీఆర్ ఒక్కరే ప్రసంగించడాన్ని ఆమె ప్రశ్నించారని, వైఖరీని ఆయన కూతురే తప్పుపడుతోందని వివరించారు. పార్టీ నాయకులను కలవకుండా ఏకపక్ష పోకడలకు పోతున్నారని ఆమె చెప్పారన్నారు.

**అవి కూడా ప్రశ్నిస్తే బాగుంటుంది..**

కవిత లేఖపైన బీఆర్ఎస్ నాయకత్వం స్పందించి ప్రజలకు సమాధానం చెప్పాలని, తమ సీఎం రేవంత్ రెడ్డి మీద ఒంటి కాలిపైన లేస్తున్న కేటీఆర్ ముందు తన చెల్లికి సమాధానం చెప్పాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కవితకు సమాధానం చెప్పకుండా ఇతర పార్టీలను విమర్శించే నైతిక హక్కు కేటీఆర్‌కు లేదని, కల్వకుంట్ల కుటుంబంలో లుకలుకలు ఉన్నాయని, మాజీ మంత్రి హరీశ్ రావు అలగడంతో ఇంటికి వెళ్లి కేటీఆర్ బతిమాలాడని చెప్పారు. కవిత లేఖతో బీఆర్ఎస్ ఇద్దరికి మాత్రమే పరిమితం అయిందని తేలిందని దుయ్యబట్టారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో జరిగిన దోపిడీ గురించి కూడా కవిత ప్రశ్నిస్తే బాగుంటుందని, పంపకాలు, పదవుల్లో తేడా వచ్చి కేసీఆర్ కుటుంబంలో లేఖలు రాసుకుంటున్నారని, బీఆర్ఎస్ పని ఇక అయిపోయిందని, కేటీఆర్.. ముందు నీ ఇల్లు సరిదిద్దుకో అంటూ సూచించారు. కేసీఆర్ తీరును ఆయన కూతురే తప్పుపడుతోందని, ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# మావోయిస్టు కొత్త దళపతి ఎవరు

## ఇంటెలిజెన్స్ రాడార్లో రెండు పేర్లు.. తెరపైకి తిప్పిరి తిరుపతి, మల్లోజుల వేణుగోపాలరావు

**మహా :** మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరణంతో ఇప్పుడా స్థానంలోకి ఎవరు రానున్నారనే అంశంపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. ప్రస్తుత దళం చుక్కాని వంటి నాయకుడిని కోల్పోవడంతో.. ఆ స్థానం తీసుకోవడం కొత్తవారికి సవాళ్లతో కూడుకొన్న పనే. ఈ క్రమంలో రెండు పేర్లపై ఇంటెలిజెన్స్ వర్గాలు దృష్టిపెట్టాయి. వీటిలో తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లోజుల వేణుగోపాల రావు అలియాస్ సోను పేర్లు తెరపైకి వచ్చాయి. ప్రస్తుతం తిరుపతి మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు అధిపతిగా ఉన్నారు. ఇది పార్టీ సాయుధ విభాగం. ఇక వేణుగోపాలరావు పార్టీ సైద్ధాంతిక విభాగానికి చీఫ్‌గా పనిచేస్తున్నట్లు భావిస్తున్నారు. వీరిలో తిరుపతి దళిత వర్గానికి చెందిన వ్యక్తి కాగా వేణుగోపాలరావు అగ్రకులానికి చెందినవారు. ఈ నేపథ్యంలో తిరుపతి పగ్గాలు చేపడితే దళితులతో పాటు ఆదివాసీల్లో పార్టీని బలంగా తీసుకెళ్లేందుకు వారికి అవకాశం లభిస్తుందని ఇంటెలిజెన్స్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. పార్టీకి గతంలో నాయకత్వం వహించిన మల్లోజుల కోటేశ్వరరావు, నంబాల కేశవరావుతో పోలిస్తే వీరిద్దరూ రెండో శ్రేణి నాయకులు. పాత తరం నాయకుల్లో చాలా మంది ఇప్పటికే చనిపోయారు. ప్రస్తుతం తిరుపతికి 62 ఏళ్లు కాగా వేణుగోపాలరావుకు 70 సంవత్సరాల వయస్సు. వీరిద్దరూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారే. తిరుపతిది జగిత్యాల కాగా.. వేణుది పెద్దపల్లి. ఇక ఈ నేపథ్యంలో మావోయిస్టులు సాయుధ విభాగం నాయకుడి వైపు మొగ్గుతారా లేదా సైద్ధాంతిక విభాగం నాయకత్వాన్ని ఆమోదిస్తారా అన్నది కీలకమని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. వీరిలో వేణుగోపాల్‌కు పార్టీలో సీనియర్ల మద్దతు ఉన్నట్లు భావిస్తున్నారు. ఎందుకంటే ఆయన పూర్వపు నాయకుడు మల్లోజుల కోటేశ్వరరావు సోదరుడు. ఇప్పటికీ పార్టీలో ఆయన్ను అతిపెద్ద నాయకుడిగా భావిస్తుంటారు. ఆ స్థానాన్ని వేణుగోపాల్ మాత్రమే భర్తీ చేయగలడని అంచనాలున్నాయి.

EDITORIAL సంపాదకీయం






# భలే.. భలే

## ఏఐ ఇండియన్ పొలిటికల్ లీడర్స్ ప్రెట్టీ లిటిల్ బేబీ సాంగ్ ఇండియాలో ట్రెడ్డింగ్

(మహా ప్రత్యేకం)

ఏఐ చేసిన మ్యాజిక్ కు.. మన నేషనల్ లీడర్స్ భలే.. భలే అనిపిస్తున్నారు. చూస్తుంటే. చూడాలనిపిస్తున్నారు. విద్వేషం కాదు.. ఆనందం పంచేలా లీడర్ల ఏఐ వీడియో అద్భుతం అనిపిస్తోంది. ఇండియాలో ఇపుడు ట్రెండింగ్ గా ఉంది. ఏఐ మ్యాజిక్ ను చూసి లీడర్లు కూడా ఔరా అని విస్తుపోతున్నారు. తమ లీడర్ల క్యూటం వీడియోను అభిమానులు దేశవ్యాప్తంగా షేర్ చేస్తున్నారు. ఇప్పటి వరకు చెత్త చెత్తగా.. ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకోవడం, దూషించుకోవడం తప్ప.. ప్రేమను పంచడం అరుదుగా చూస్తున్న తరుణంలో ఇలా ఉంటే ఎంత బాగుంటుందో అనిపించేలా వీడియో ఉంది. ప్రెట్టీ లిటిల్ బేబీ సాంగ్ కు.. మన పార్లమెంట్ లోని రాజకీయ నేతల ఫొటోలను జోడిస్తూ.. అది కూడా చిన్నప్పటి ఫొటోలతో చేసిన ఏఐవీడియో సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతుంది. రాష్ట్రపతి ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్, అశ్విన్, కిరణ్ రిజిజు, నడ్డా, సోనియా, రాహుల్ గాంధీలు, ఇతర ఇండియన్ పొలిటీషియన్స్ తో ప్రెట్టీ లిటిల్ బేబీస్ అంటూ చేసిన ఈ వీడియో ఎంతో ముచ్చటగా ఉందంటూ.. నెటిజన్లు రీ పోస్ట్ చేస్తున్నారు. చాలా మంది పొలిటీషియన్స్ తమ తమ సోషల్ అకౌంట్స్ తో దీన్ని షేర్ చేస్తూ.. ఎంజాయ్ చేస్తున్నారు. మీరు కూడా.. ఆ ముచ్చటగొలిపే వీడియో చూసేయండి.





# ఏఐలో ఏం నేర్చుకోవాలి?

భవిష్యత్ అంతా ఏఐదే. ఏ రంగంలో చూసుకున్న ఏఐ పేరు వినిపించకుండా ఉండటం లేదు. ఎక్కువగా అగ్రికల్చర్, హెల్త్‌కేర్ అనే రెండు ముఖ్యమైన రంగాల్లో వినిపిస్తోంది. మీరు విద్యార్థి అయినా ఉద్యోగి అయినా 2025లో మీ సమయాన్ని, శక్తిని ఈ కీలకమైన రంగాల కోసం వెచ్చిస్తే మాత్రం భవిష్యత్తు అంతా బంగారంమయమే. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా అగ్రిటెక్, హెల్త్‌టెక్ వేగంగా విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలో ఈ రంగాల్లో మీ మేధస్సును పెడితే మాత్రం మంచి వృద్ధి ఖాయం.

**హెల్త్-టెక్ రంగం :**

హెల్త్ కేర్ అంటే కేవలం డాక్టర్లు, ఆసుపత్రులే కాదు. వ్యాధులను ముందుగా గుర్తించడం, వ్యక్తిగత చికిత్సలను అభివృద్ధి చేయడం, అందరికీ వైద్య ఆరోగ్య సేవలను అందుబాటులోకి వచ్చేలా చేయడం. 2025లో డ్రగ్ డిస్కవరీ, మెడికల్ ఇమేజింగ్, పేషెంట్ మానిటరింగ్‌లో ఏఐ ఆవిష్కరణలను నడిపిస్తోంది. ప్రపంచ జనాభా వృద్ధి చెందుతున్నప్పుడు స్మార్ట్ హెల్త్ సొల్యూషన్స్ కోసం డిమాండ్ భారీగా పెరుగుతూ ఉంటుంది.

**అగ్రి-టెక్**

2050 నాటికి, ప్రపంచ జనాభా 9.8 బిలియన్లకు పైగా పెరుగుతుందని అంచనా. ఈ పెరుగుతున్న జనాభాకు నిలకడగా ఆహారాన్ని అందించడం అనేది ప్రపంచం ముందున్న అతిపెద్ద సవాల్. అగ్రిటెక్ టెక్నాలజీని ఉపయోగించి ఆహార ఉత్పత్తిని పెంచడం, వ్యర్థాన్ని తగ్గించడం, వ్యవసాయాన్ని మరింత సమర్థంగా మార్చడం జరుగుతోంది.

**ఇలా ముందుకు**

1. బేసిక్ : నిజమైన ప్రాజెక్టులపై పని చేయండి. పంట దిగుబడిని ఊహించడానికి ఏఐ మోడల్‌ను సృష్టించడం లేదా హెల్త్ యాప్‌ను అభివృద్ధి చేయడం వంటివి మీకు ప్రత్యేకతను ఇస్తాయి.

2. నెట్‌వర్క్ : ఏఐ హాకథాన్‌లను లేదా ఇన్నొవేషన్ చాలెంజ్‌లలో పాల్గొనండి. వ్యవసాయ లేదా మెడికల్ రంగాల్లో విద్యార్థులతో కలసి పని చేయండి.

**ఏఐదే హవా**

ఇప్పుడంతా ఏఐ టూల్స్ హవానే. రోజుకో కొత్త యాప్ పుట్టుకొస్తోంది. చదువు, రాతలో సాయపడటం దగ్గరి నుంచి ఇమేజ్‌లు, సంగీతం సృష్టించుకోవటం వరకూ ఎన్నో రకాలుగా తోడ్పడుతున్నాయి. నిత్య జీవితంలో ఎన్నెన్నో పనులను సులభం చేస్తున్నాయి. స్మార్ట్‌ఫోన్‌లోనే ఒదిగిపోయి స్నేహితుడిగా, గురువుగా, సలహాదారుగా.. రకరకాల రూపాల్లో వెన్నంటి నిలుస్తున్నాయి. వెంటే ఉంటున్నాయి. చాట్‌జీపీటీ, మెటా ఏఐ, గ్రాక్, జెమినీ ఏఐ వంటివే కాదు ఇంకా చాలా యాప్‌లే అందుబాటులో ఉన్నాయి.









రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp- 74369 39999

# శిల్పారామంలో మిస్ వరల్డ్ బ్యూటీస్

## బతుకమ్మ ఆటపాటలతో భామల సందడి

- ఇందిరా మహిళా శక్తి బజార్‌లో సందర్శన
- ఒక్కో స్టాల్ చుట్టూ తిరుగుతూ తిలకింత
- ఇది కేవలం బజార్ కాదు.. ఇది శక్తి కేంద్రం: మంత్రి సీతక్క
- మహిళలకు ఆర్థిక స్వేచ్ఛే నిజమైన స్వాతంత్ర్యం
- పోటీదారులను ఉద్దేశించి ప్రసంగించిన మంత్రి సీతక్క
- అనంతరం విక్టోరియా మెమోరియల్ స్కూల్ విజిట్

**మహా**: ఇందిరా మహిళా శక్తి బజార్‌ను సందర్శించిన మిస్ వరల్డ్ పోటీదారులను ఉద్దేశించి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే సంకల్పంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ కల్పించేందుకు మహిళా సంఘాల ద్వారా ఎన్నో రకాల వ్యాపారాలను ఏర్పాటు చేయిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. మహిళా ప్రగతి సమాజ ప్రగతి అన్న రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయాన్ని ఆచరణలో చేసి చూపిస్తున్నాం. మిస్ వరల్డ్ పోటీదారులు తెలంగాణ చారిత్రక సాంస్కృతిక వారసత్వ ప్రదేశాలను సందర్శించడం అభినందనీయమని, అవి కేవలం చారిత్రక ప్రదేశాలే కావు కష్టానికి, తెగింపునకు, పోరాటానికి కేంద్రాలు నాగరిక చరిత్రలో మొదట మాతృస్వామ్య వ్యవస్థ ఉండేదని, కానీ కార్యక్రమంలో ప్రపంచం మొత్తం పితృస్వామ్య వ్యవస్థలోకి వెళ్ళిందని అన్నారు. దీనివల్ల మహిళలు తమ ఆర్థిక స్వాతంత్రతను కోల్పోయారు. కానీ కాలం మారింది, అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు.

### మహిళలు ప్రగతి పథంలో

మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొంటున్న అందాల భామలు గురువారం హైదరాబాద్‌లోని శిల్పారామంలో సందడి చేశారు. ఇందిరా మహిళా శక్తి బజార్‌లోని స్వయం సహాయక సంఘాల మహిళాలు ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను సందర్శించారు. ఒక్కో స్టాల్‌ను పరిశీలిస్తూ ఉత్పత్తులపై ఆరా తీశారు. మహిళలతో మాట్లాడి వారి కలలు, కష్టాలు, విజయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం చేయూతతో అతివలు ఎదుగుతున్న తీరును కంటెస్టెంట్స్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా శక్తి పాలసీ ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధిస్తున్న తీరును మంత్రి సీతక్క పోటీదారులకు వివరించారు. ఏటా రూ. 20 వేల కోట్లకు పైగా బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పిస్తూ.. వడ్డీలేని రుణాలు చెల్లిస్తున్నట్లు వారికి చెప్పారు. ఆర్టీసీ అద్దె బస్సులు, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తూ మహిళలు ప్రగతిపథంలో పయనిస్తున్నారని వారికి వివరించారు. తెలంగాణ మహిళల శక్తిని నింపుకొని సాధికారత, సామాజిక మార్పు సందేశాన్ని ప్రపంచ దేశాల్లో ప్రచారం చేయాలని మిస్ వరల్డ్ పోటీదారులను మంత్రి సీతక్క కోరారు. శక్తిని సందర్శించిన సుందరీమణులు ఇది బజార్ కాదు.. శక్తి కేంద్రమని కితాబు ఇచ్చారు.

### విక్టోరియా హోమ్‌లోనూ..

అలాగే హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని హెరిటేజ్ భవనం విక్టోరియా హోమ్‌లో 107 దేశాల మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందడి చేశారు. వారికి అధికారులు, రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. 122 సంవత్సరాల పురాతన విక్టోరియా హోమ్ భవన నిర్మాణాన్ని చూసి అందాల భామలు అబ్బురపడ్డారు. చిన్నారులతో కలిసి సుందరీమణులు సందడి చేశారు. ఫార్చునర్ హాస్పిటల్ టీ అండ్ ఇన్ఫ్రా లాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛారిటీ ఈవెంట్‌లో పాల్గొన్న ముద్దుగుమ్మలు, వీఎం హోమ్‌లో వరల్డ్ లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, ఏవీ రూమ్‌ను ప్రారంభించారు. వీఎం హోమ్‌లో చదువుకునే అనాథ పిల్లలతో ముచ్చటించిన ముద్దుగుమ్మలు, హోమ్‌లో చదువుకునే 300 మంది అనాథ పిల్లలకు డ్రెస్‌లు, సూట్‌కేస్‌లు, బుక్స్, స్టేషనరీ ఐటమ్స్, కాళ్లకు పట్ట గొలుసులు అందించారు. విక్టోరియా హోమ్‌కు వచ్చిన అందగత్తెలను చీర, గోల్డ్ కాయిన్‌తో సత్కరించారు. అంతకుముందు శిల్పారామంలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందడి చేశారు



# నకిలీ డాక్టర్లకు అడ్డాగా నల్లగొండ...!!


అగని నకిలీ డాక్టర్ల లీలలు.. లింగ నిర్ధారణ పరీక్షలతో మహిళ మృత్యువాత...

ఉమ్మడి జిల్లాలో ఫేక్ డాక్టర్ల పై ప్రభుత్వం సిరియస్...

ఇటివల సూర్యాపేట లో అనుమతులు లేని ఆసుపత్రి సీజ్..

వరుస ఘటనలతో వార్తల్లో నిలుస్తూన్నా నకిలీ డాక్టర్ల వ్యవహారం..


బాధితుడు.... నగేష్


మృతురాలు అనూష (ఫైల్)


లింగ నిర్ధారణ కేంద్రం (ఇన్‌సెట్‌లో) నకిలీ డాక్టర్...బత్క యాదగిరి... లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వ్యక్తి....

**నల్గొండ బ్యూరో , మహా :** నల్గొండ జిల్లా నకిరేకల్ లో దారుణం చోటుచేసుకుంది, గత కొంతకాలంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో అనుమతులు లేకుండా వచ్చిరాని వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఫేక్ డాక్టర్ల గుట్టు రట్టయింది... వివరాల్లోకి వెళితే....... సూర్యాపేట జిల్లా మోతె మండలం రాఘవపురానికి చెందిన బయ్యా అనూష ( 25) నకిరేకల్ లోని ఫేక్ ఆర్ఎంపీ డాక్టర్ బత్క యాదగిరి అనూష కు లింగనిర్ధనా చేశారు.. అయితే అనుషాకు ఇప్పటికే ఇద్దరు ఆడపిల్లలున్నారు... ఈ నేపథ్యంలో మూడోసారి గర్భం దాల్చింది అనూష... అనూష కుటుంబీకులు యాదగిరి ని ఆశ్రయించారు... దాంతో యాదగిరి తన వద్ద ఉన్న లింగ నిర్ధారణ మిషన్తో లింగ నిర్ధారణ చేశాడు... అనుషా కి గర్భంలో ఆడపిల్ల ఉందంటూ నిర్ధారించారు.. దాంతో అబార్షన్ చేయించేందుకు సూర్యాపేట పట్టణంలో సాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో నకిలీ వైద్యుడు చేసిన వైద్యం వికటించి అనుషా మృతి చెందింది ... దాంతో అనుషా మృతి చెంది ఐదు రోజులు గడుస్తున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది..

## వెలుగులోకి కొత్త విషయాలు..!

నకిరేకల్ కు చెందిన బాత్క యాదగిరి గతం నుండి కూడా ఇలాంటి లింగ నిర్ధారణ పరీక్షలు చేయడంలో కూడా దిట్టనే...ఆ నేపథ్యంలో గతంలో ఇతని పై పీడియాక్రి కేసులు నమోదయ్యాయి... అయిన ఇతనిలో మార్పు రాలేంటూ ఆరోపణలు వస్తున్నాయి... ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్లను ఒక ముఠాగా... వారిని ఏజెంట్లుగా ఏర్పర్చి పెద్ద స్కాంమ్ కు తెర లేపారు... నకిరేకల్ లోని తన ఇంట్లోనే మిషన్ ఏర్పాటు చేసుకొని.... ముగ్గురు అసిస్టెంట్లతో నిర్వహిస్తున్నాడు ఈ సెంటర్.. ఇంత జరుగుతున్నా పోలీసులు, జిల్లా వైద్యశాఖ అధికారులు పర్యవేక్షణ లేకుండా...ఈరోజు ఒక నిండు ప్రాణం బలైంది.... ఇలాంటి ఫేక్ డాక్టర్లపై చర్యలు తీసుకుంటారో.. తీసుకోరా చూడాలి మరీ...

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్

**హన్మకొండ మహా;** రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ పర్యటనలో భాగంగా వరంగల్ ఎన్ఐటి వద్దకు చేరుకోగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వరంగల్ పశ్చిమ, పరకాల,వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎన్ఐటి అతిథి గృహం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ఎంపీ కడియం కావ్య, మేయర్ సుధారాణి, ఎమ్మెల్సీ సారయ్య, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సమావేశమయ్యారు.



# పార్టీ బలోపేతం కోసమే సమావేశం

పటిష్టతకు కష్టపడి పనిచేయాలి.. కాంగ్రెస్ శ్రేణులకు పరిశీలకుల పిలుపు

యాపల్ గూడ లో ఆదిలాబాద్ రూరల్, సాత్నాల, మావల మండలాల విస్తృతస్థాయి సమావేశం

ముఖ్య అతిథులుగా హాజరైన తాహెర్ బిన్ హందన్, చిట్ల సత్యనారాయణ

అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం



**ఆదిలాబాద్ :** క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని టీపీసీసీ ఉపాధ్యక్షులు పరిశీలకులు , ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ అన్నారు. పార్టీ కోసం కష్టపడేవారికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని ,జెండా మోసిన కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని తెలిసారు. గురువారం యాపల్ గూడలో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అధ్యక్షతన జరిగిన ఆదిలాబాద్ రూరల్, సాత్నాల, మావల మండలాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి మరో పరిశీలకులు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. ఈ మూడు మండలాలలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకురావాలనే ఉద్దేశంతో సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పార్టీలో ఉంటూ పార్టీకోసం కష్టపడే నాయకులు పదవులకు అర్హులన్నారు. అలాంటి వారు అధ్యక్షపదవులను ఆశించవచ్చన్నారు. నాయకులు కార్యకర్తలు పదవులు కోసం కాకుండా పనిలో పోటీ పడాలని పార్టీకోసం పని చేయాలని అప్పుడు మంచి కార్యకర్తగా గుర్తింపు వస్తుందన్నారు.పార్టీ ఆదేశాను సారం పని చేయాలని పార్టీ సిద్ధాంతాలకు భిన్నంగా కార్యకర్తల ప్రవర్తన ఉండకూడదన్నారు.అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పరిశీలకులు చిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ ప్రక్షాళన కోసమే ఈ విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పెద్దల ఆదేశానుసారం జిల్లాలో పార్టీని తిరిగి పటిష్ట స్థితికి చేర్చేందుకు ఈ కార్యక్రమానికి వచ్చినట్టు ఆయన తెలిపారు. జిల్లా , నియోజకవర్గ స్థాయి సమావేశాలు పూర్తి చేసుకున్నామని మండల సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు .గాంధీ భవన్ లో జరిగిన మీటింగ్ లో అధిష్టానం సూచనల ప్రకారం పార్టీ పునర్ వైభవం కోసం పార్టీ ప్రక్షాళన చేపడుతుందన్నారు. బూత్ స్థాయి నుండి పార్టీ బలో పేతం కావాలంటే ముందుగా అధక్షపదవుల ఎంపిక చేయాల్సి ఉందన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పని చేయాలని సూచించారు.అనంతరం సభకు అధ్యక్షత వహించిన అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అంతా కలిసి కట్టుగా పార్టీ బలోపేతం కోసం పని చేస్తామన్నారు.కష్టపడి పని చేసేవారిని పార్టీ తప్పక గుర్తిస్తుందన్నారు. ఆదిలాబాద్ లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ భూకబ్జాలకు పాల్పడుతున్నాడని ఆయన కబ్జా బాగోతాన్నిబయటపెడదామన్నారు.



# నూతన ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన నరసింహారావు

సిపీని కలిసిన నూతన ఏసీపీ

**హన్మకొండ మహా;**రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు హన్మకొండ డివిజన్ నూతన ఏసీపీగా నరసింహారావు నేడు బాధ్యతలు చేపట్టారు. అనంతరం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్‌ను పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏసీపీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పా గుచ్ఛాలను అందజేశారు. 1995 ఎస్సై బ్యాచ్‌కు చెందిన నరసింహరావు గతంలో హన్మకొండ, జనగామ, నర్సంపేట ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు.



# తెలంగాణలో భారీగా పోలీస్ అధికారుల బదిలీలు

**వరంగల్ మహా;** తెలంగాణ రాష్ట్రంలో 30 మంది ఏఎస్పీ లను బదిలీ చేస్తూ గురువారం రాష్ట్ర హోంశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈ బదిలీల ప్రక్రియలో ఆసిఫాబాద్ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ (లా అండ్ ఆర్డర్ & ట్రాఫిక్) గా ఆర్. ప్రభాకర్ రావు బదిలీ కాగా గతంలో వరంగల్ ఏసీపీగా విధులు నిర్వహించిన బోనాల కిషన్ ప్రస్తుతం భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ నుండి వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్ & క్రైమ్స్) గా బదిలీ అయ్యారు.

# ఏసీబీ వలలో మిషన్ భగీరథ అధికారి

10 కిలోమీటర్ల రోడ్డుపై పరుగులు.. సినిమాటిక్ ఎత్తుగడల మధ్య చేజింగ్



**సూర్యాపేట మహా:** సూర్యాపేట జిల్లా కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకం మిషన్ భగీరథలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పనిచేస్తున్న ఇస్లావత్ వినోద్ అవినీతి అడ్డగోలుకు నిలువెత్తు ఉదాహరణగా మారాడు. మెజర్మెంట్ బుక్ పేరుతో మక్తల్‌లో ప్రారంభమైన లంచపు అడవి, సూర్యాపేటలో పోలీసు వలలో చిక్కేసరికి రోడ్డుపైనే 10 కిలోమీటర్ల నాటకంగా మారింది.

**ఎంబీ కోసం ఏకంగా రూ.20 లక్షలు డిమాండ్**

నారాయణపేట జిల్లా మక్తల్‌లో ఏఈగా పని చేసిన కాలంలోనే కాంట్రాక్టర్ల నుంచి పని పత్రాలు తయారు చేయించేందుకు భారీగా లంచాలు డిమాండ్ చేస్తూ వచ్చిన ఇస్లావత్ వినోద్, సూర్యాపేటకు బదిలీ అయినా తన అవినీతి అలవాట్లను మానలేదు. మక్తల్‌లో చేసిన పనులకు సంబంధించిన ఎంబీ (మెజర్మెంట్ బుక్) ఇప్పటికీ తన వద్దే ఉంచుకుని, దాన్ని సంతకం చేసి ఆమోదించేందుకు లక్షల్లో లంచాలు అడుగుతున్నాడన్న ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి.

**ఏసీబీకి కంప్లయింట్ – సినిమా తరహాలో చేసింగ్**

ఆర్థికంగా దిక్కుతోచని స్థితిలో ఉన్న కాంట్రాక్టర్ ఏసీబీని ఆశ్రయించాడు. అధికారులు సిద్ధమైన వ్యూహంతో ఫేక్ ట్రాపింగ్ కోసం వినోద్‌ను కాంట్రాక్టర్ డబ్బు ఇవ్వబోతున్నట్లు నమ్మించారు. సూర్యాపేటలోని కోదాడ బైపాస్ రోడ్డులో ఉన్న ఓ ఫుడ్ కోర్టు వద్ద, కాంట్రాక్టర్‌ను తన కారులో ఎక్కించుకుని, లంచం స్వీకరించాక ఏసీబీ అధికారుల్ని గమనించిన వినోద్ ఒక్కసారిగా ఊహించని తంత్రానికి పాల్పడ్డాడు.

**డబ్బుతో పారిపోయే యత్నం.. అధికారులు వెంబడి అరెస్ట్**

తన కారు నడుపుతూ కాంట్రాక్టర్‌ను దింపేసి, లంచపు నోట్లతో పరారయ్యే ప్రయత్నం చేశాడు. ఏసీబీ అధికారులు కారుతో 10 కిలోమీటర్ల వరకూ వెంటాడి, చివరికి వినోద్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి లంచం డబ్బు స్వీకరణకు సంబంధించి స్పష్టమైన ఆధారాలు సేకరించారు.

**రాష్ట్రం దృష్టిని ఆకర్షిస్తున్న మిషన్ భగీరథలో అవినీతి దుశ్చర్యలు**

ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందించాలనే ధ్యేయంతో రూపుదిద్దుకున్న మిషన్ భగీరథలో, ఈ తరహా అవినీతి ఘటనలు కలవరపాటు కలిగిస్తున్నాయి. ప్రభుత్వ నిధులపై కన్నేసిన కొంతమంది ఇంజినీర్లు, పనుల ముందడుగు వేసేందుకు ముడుపులే అడ్డుకట్టగా మారిన వాస్తవాలను మరోసారి రుజువు చేసింది ఈ ఘటన.



# కేంద్ర సహాయ మంత్రికి స్వాగతం పలికిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు

**వరంగల్ మహా;** అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రూ.25.41 కోట్ల వ్యయం తో అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసిన వరంగల్ రైల్వే స్టేషన్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ గా ప్రారంభించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డి.కె. అరుణ లకు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ పుష్ప గుచ్ఛాలతో స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నేతలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వీరన్నపల్లిలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ చేశారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గం, తలకొండపల్లి మండలంలోని వీరన్నపల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, గ్రామంలోని గర్భిణీ మహిళలకు మెడికల్ కిట్లు ఇవ్వడం జరిగింది. మహిళలు పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఆశ వర్కర్ శోభ, నూనె రాఘవేందర్, దేవేందర్, పెర్మల యాదయ్య, మిన్నాల భరత్, యాదయ్య పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, మహా;** వరంగల్ జిల్లాలో ధాన్యం కొనుగోలు చేసే సమయంలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి కాల్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర, సమాచారం కోసం, ఇతర ఫిర్యాదులు, ఇబ్బందుల పరిష్కారానికి రైతులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నెం. 18004253424 నెంబర్ కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దాన్యం కొనుగోలు ప్రక్రియ, రవాణా వంటి అంశాల్లో సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా రైతులు ఈ కాల్ సెంటర్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# సర్పంచుల పెండింగ్ బిల్లుల విడుదల స్పష్టత కరువు

రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లుల విడుదలలో స్పష్టత లేకపోవడంపై రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి తీవ్రంగా మండిపడింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12769 గ్రామ పంచాయతీలకు గాను 153 కోట్లు మాత్రమే విడుదల చేయడం ఏమిటని లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 కోట్ల రూపాయల బకాయిలకు సర్పంచులవి ఎంత శాతం పెండింగ్ బకాయిలు విడుదల చేశారని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లుల విడుదలపై స్పష్టత కరువైందని, పెండింగ్ బిల్లులు ఎంత శాతం విడుదల చేశారో ప్రభుత్వం వివరించాలని కోరారు. గ్రామ పంచాయతీ వారిగా బకాయిలు ఎన్ని, విడుదల చేసిన బిల్లులు ఎన్ని ,ఇంకా ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయనే వివరాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు గ్రామ పంచాయతీలలో పాలకవర్గం లేక అవస్థలు పడుతున్న తరుణంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలను నడిపిస్తున్నారని,పంచాయతీ కార్యదర్శులు వారి జీతాలను మొత్తం మరియు అప్పులు తెచ్చి గ్రామ పంచాయతీలకు వెచ్చిస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు ఎన్ని ఉన్నాయో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల వారీగా ఎస్డిఎఫ్, సిడిఎఫ్, ఎస్ఎఫ్సిల ద్వారా చేపట్టిన పనులకు ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి, ఇప్పటికి ఎంత విడుదల చేశారు, మిగిలినవి ఎన్ని అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవం

పాల్గొన్న కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ



**వరంగల్ మహా;** ఉత్తర, దక్షిణ భారతానికి ముఖద్వారంగా, రాష్ట్రంలో రెండో అతి పెద్ద రైల్వే జంక్షన్ అయిన కాజీపేట జంక్షన్ ను రైల్వే డివిజన్ గా ఏర్పాటు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా వరంగల్ రైల్వే స్టేషన్ పునః ప్రారంభోత్సవ కార్యమానికి విశిష్ట అతిథిగా కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, తో పాటు ముఖ్య అతిథులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎంపీ ఈటల రాజేందర్, డీకే అరుణ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలతో కలసి వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ...**

2014 తర్వాత భారతదేశం అన్ని దేశాలతో పోటీ పడుతోందని 11 సంవత్సరాల బిజెపి పరిపాలనలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిన దేశంగా మారిపోయిందని అన్నారు. మోడీ పరిపాలన లో అన్ని రంగాల్లో భారతదేశం అగ్రస్థానంలో నిలిచిందని మునుపెన్నడ లేనివిధంగా సామాన్యులకు సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ప్రభుత్వం మోదీ ప్రభుత్వం అని అన్నారు. గతంలో రైల్వే స్టేషన్లలో కనీస సౌకర్యాలు లేని దురుపరస్థితిలో ఉండేవని ప్రస్తుతం రైల్వే స్టేషన్ల అన్నింటిని అత్యున్నత ఆధునిక హంగులతో నేడు సామాన్యులకు బహుమతిగా మోడీ ప్రభుత్వమే అందిస్తున్నది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్లన్నింటినీ పునరుద్ధరిస్తూ ఎయిర్ పోర్టులను తలపించే విధంగా తయారు చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వరంగల్ ప్రాంతానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతని ఇస్తుందన్నారు. ముఖ్యంగా సమ్మక్క సారలమ్మ హెల్త్ యూనివర్సిటీ, స్మార్ట్ సిటీ పనుల అభివృద్ధి,రైల్వే స్టేషన్ అభివృద్ధి, ఎయిర్ పోర్టు నిర్మాణం ఇలా ఎన్నో అభివృద్ధి పనులను కేంద్రం వరంగల్లో చేస్తుందనీ గుర్తు చేశారు. కాకతీయుల చారిత్రత్మకతను చాటి చెప్పే విధంగా వరంగల్ రూపుదిద్దుకుంటుంది. ఇన్ని రకాల అభివృద్ధిని అందిస్తున్న నాయకుడు నరేంద్ర మోడీని అభినందించాల్సిన అవసరం ఉందని ప్రపంచంలో 5వ ఆర్థిక శక్తిగా భారతదేశం ఉందంటే మోడీ పరిపాలన కృషివల్లనే అని చెప్పుకొచ్చారు. పార్టీలకతీతంగా తెలంగాణ ఎంపీ లు అందరూ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.

# సన్నబియ్యం లబ్దిదారుని ఇంట్లో టీపీసీసీ నేతల భోజనం



**ఆదిలాబాద్ మహా :** ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తూ వారి ఇళ్లల్లో సంతోషం నింపిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఉర్దూఅకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ ,ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో యాపల్ గూడ లో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశం అనంతరం రూరల్ మండలంలోని యశ్వంత్ గూడ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలోని సన్నబియం లబ్దిదారులు ఆదివాసీ కుటుంబానికి చెందిన పెందూర్ మనోహర్, యశోద దంపతుల నివాసానికి వెళ్ళి సన్నబియ్యంతో వండిన ఆహారంతో సహపంక్తి భోజనాలు చేసారు.కాంగ్రెస్ ప్రభుత్వం కారణంగానే పేదలమైన తాము ధనికులు తినే సన్న బియ్యంతో వండిన అన్నాన్ని తింటున్నామని గ్రామంలోని పేదలు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ తమకు సన్న బియ్యం సరఫరా చేస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నట్టు నేతలు తెలిపారు.

# నగరంలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు నియోజకవర్గం 80 ఫీట్ రోడ్డు జంక్షన్ ఛత్రపతి శివాజీ, గణపతి వర్తక సంఘం, ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకల్లో 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ప్రత్యేక పూజలు, మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. అలాగే 32వ డివిజన్ పరిధిలోని హనుమాన్ జంక్షన్ సమీపంలో గల హనుమాన్ దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం హనుమాన్ జంక్షన్ ఆటో స్టాండ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రాగా స్థానిక పరిసరాలు రామనామ స్మరణతో మారుమోగాయి.ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు, అర్చకులు కార్పొరేటర్ల ను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గణపతి వర్తక సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు, హనుమాన్ ఆటో జంక్షన్ కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

### గూగుల్, మైక్రోసాఫ్ట్ సీఈఓల కంటే ఎక్కువ సంపాదన

# ఎవరీ వైభవ్ తనేజా?



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ 'వైభవ్ తనేజా' భారీ సంపాదన పొంది వార్తల్లో నిలిచారు. 2024లో ఈయన సంపాదన ఏకంగా 139.5 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 11.94 వేలకోట్ల కంటే ఎక్కువ). ఇది మైక్రోసాఫ్ట్ సీఈఓ 'సత్య నాదెళ్ల'.. గూగుల్ సీఈఓ 'సుందర్ పిచాయ్'ల కంటే చాలా ఎక్కువ. 2024లో సుందర్ పిచాయ్ సంపాదన 10.73 మిలియన్ డాలర్లు కాగా, సత్యనాదెళ్ళ సంపాదన 79.106 డాలర్లు. దీన్ని బట్టి చూస్తే.. వైభవ్ తనేజా సంపాదన (139.5 మిలియన్ డాలర్లు) చాలా ఎక్కువ అని స్పష్టమవుతోంది. అంతకు ముందు 2020లో నికోలాకు చెందిన కిమ్ బ్రాడీ 80.6 మిలియన్ డాలర్ల సంపాదనతో కొత్త రికార్డ్ క్రియేట్ చేశారు. దీనిని వైభవ్ అధిగమించారు. టెస్లాలో తనేజా బేసిక్ శాలరీ 400000 డాలర్లు (రూ. 3.4 కోట్లు). అయితే స్టాక్ ఆప్షన్లు, ఈక్విటీ వంటి ఇతర ప్రయోజనాల కారణంగా ఈయన సంపాదన గణనీయంగా పెరిగింది.

**ఎవరీ వైభవ్ తనేజా?**

ఢిల్లీ యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ డిగ్రీని పూర్తి చేసిన వైభవ్ తనేజా.. టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్ అండ్ రిటైల్ రంగాలకు సంబంధించిన మల్టిపుల్ కంపెనీలలో 17 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభవం ఉంది. ఈయన ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుంచి చార్టర్డ్ అకౌంటెన్సీని కూడా పూర్తి చేశారు. 2017లో టెస్లా కంపెనీలో కార్పొరేట్ కంట్రోలర్‌గా.. చేరిన వైభవ్ తనేజా సీఎఫ్ఓ వరకు ఎదిగారు.

## 24 గంటల్లో 1618 కిమీ ప్రయాణించిన స్కూటర్



ప్రముఖ వాహన తయారీ సంస్థ టీవీఎస్ మోటార్.. ఇండియన్ మార్కెట్లో లాంచ్ చేసిన 'టీవీఎస్ ఎన్‌టార్క్ 125' మంచి అమ్మకాలతో ముందుకు సాగుతోంది. ఈ స్కూటర్ ఇటీవల 'ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్'లో అనేక రికార్డులను బద్దలు కొట్టింది. 2025 మే 4న నోయిడాలోని సెక్టార్ 38 నుంచి ప్రారంభమైన రైడ్‌ను ప్రారంభించి 15 గంటల్లోపు దాదాపు 1000 కి.మీ. రైడ్‌ను పూర్తి చేసి, మొదటి రికార్డును బద్దలు కొట్టింది. ఆ తరువాత కొందరు రైడర్లు.. కేవలం 24 గంటల్లో 1618 కిమీ దూరాన్ని ఈ స్కూటర్‌పై ప్రయాణించి మరో రికార్డ్ క్రియేట్ చేశారు. ఈ స్కూటర్ ఢిల్లీఆగ్రా, ఆగ్రాలక్నో & లక్నోఅజమ్‌గఢ్‌లతో సహా మల్టిపుల్ ఎక్స్‌ప్రెస్‌వేల గుండా ప్రయాణించింది. రైడింగ్ కోసం ఉపయోగించిన వేరియంట్స్ టాప్ ఎండ్ వేరియంట్స్ అయిన.. ఎన్‌టార్క్ రేస్ ఎక్స్‌పీ, డిస్క్, రేస్ ఎడిషన్, సూపర్ స్క్వాడ్, ఎక్స్‌టీ ఉన్నాయి. పర్ఫామెన్స్ బేస్డ్ స్కూటర్ ధరలు రూ. 87542 నుంచి రూ. 1.07 లక్షల (ఎక్స్ షోరూమ్) మధ్య ఉన్నాయి. టీవీఎస్ ఎన్‌టార్క్ 125 స్కూటర్ 125 సీసీ ఇంజిన్ ద్వారా 10 Bhp పవర్ 10.9 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. 8.6 సెకన్లలో గంటకు 0 నుంచి 60 కిమీ వరకు వేగవంతమయ్యే ఈ స్కూటర్ టాప్ స్పీడ్ 95 కిమీ/గం. డిజైన్, ఫీచర్స్ పరంగా ఇది చాలా అద్భుతంగా ఉంటుంది.

## రూ.6.89 లక్షలకే కొత్త కారు!..

### జూన్ 2 నుంచి బుకింగ్స్




దేశీయ మార్కెట్లో సరికొత్త 'టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్' లాంచ్ అయింది. దీని ప్రారంభ ధర రూ. 6.89 లక్షలు (ఎక్స్ షోరూమ్). నాలుగు ట్రిమ్‌లలో లభించే ఈ కొత్త కారు.. పెట్రోల్, డీజిల్, CNG అనే మూడు ఇంజన్ ఎంపికలను పొందుతుంది. కంపెనీ దీని కోసం జూన్ 2 నుంచి బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభిస్తుంది. దేశీయ మార్కెట్లో సరికొత్త 'టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్' లాంచ్ అయింది. దీని ప్రారంభ ధర రూ. 6.89 లక్షలు (ఎక్స్ షోరూమ్). నాలుగు ట్రిమ్‌లలో లభించే ఈ కొత్త కారు.. పెట్రోల్, డీజిల్, CNG అనే మూడు ఇంజన్ ఎంపికలను పొందుతుంది. కంపెనీ దీని కోసం జూన్ 2 నుంచి బుకింగ్స్ స్వీకరించడం ప్రారంభిస్తుంది. స్టాండర్డ్ మోడల్ కంటే కూడా ఈ ప్రీమియం హ్యాచ్‌బ్యాక్ మంచి డిజైన్ పొందుతుంది. కొత్త ఎల్ఈడీ హెడ్‌లైట్‌లు, కొత్త గ్రిల్, బంపర్‌లు, 16 ఇంచెస్ డ్యూయల్ టోన్ అల్లాయ్ వీల్స్ కోసం కొత్త డిజైన్, ఫ్లష్ ఫిట్టింగ్ ఇల్యూమినేటెడ్ డోర్ హ్యాండిల్స్, ఎల్ఈడీ లైట్ బార్, టీ షేప్ ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్ మొదలైనవి ఉన్నాయి. ఇది డ్యూన్ గ్లో, ఎంబర్ గ్లో, ప్రిస్టైన్ వైట్, ప్యూర్ గ్రే, రాయల్ బ్లూ అనే ఐదు కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. టాటా ఆల్ట్రోజ్ ఫేస్‌లిఫ్ట్ 2 స్పోక్ స్టీరింగ్ వీల్, 10.25 ఇంచెస్ ఆల్ డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, క్రూయిజ్ కంట్రోల్, 8 స్పీకర్ హర్మాన్ ఆడియో సిస్టమ్, ఆటోమేటిక్ హెడ్‌లైట్‌లు, వైపర్‌లు, హైట్ అడ్జస్టబుల్ సీట్ బెల్ట్, 360 డిగ్రీ కెమెరా వంటి లేటెస్ట్ ఫీచర్స్ ఉంటాయి. ఫీచర్స్ అనేవి మీరు ఎంచుకునే వేరియంట్‌ను బట్టి మారుతాయి. 1.2 లీటర్ పెట్రోల్, 1.5 లీటర్ డీజిల్, 1.2 లీటర్ CNG ఇంజిన్స్ కలిగిన ఈ కారు మంచి పనితీరును అందిస్తుందని సమాచారం. ఇంజిన్ ఆటోమాటిక్ లేదా మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఎంపికలను పొందుతాయి. CNG వేరియంట్ ఫ్యూయెల్ మోడల్స్ కంటే కూడా కొంత ఎక్కువగా ఉంటుంది.

## ఉద్యోగాలు కనుమరుగవుతాయా?

### మాయ చేస్తున్న మరమనుషులు




ఏఐ రాకతో సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ప్రస్తుతం దాదాపు అన్ని రంగాల్లోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హవా కొనసాగుతోంది. హ్యూమానాయిడ్ రోబోలు ప్రతి పనిలోనూ ఊహించినదానికంటే వేగంగా ముందుకు సాగుతున్నాయి. మానవుల కంటే వేగంగా పనులు పూర్తి చేస్తున్నాయి. దీన్ని బట్టి చూస్తుంటే.. రాబోయే రోజుల్లో మనుషులు ఉద్యోగాలు సంపాదించుకోవడానికి చాలా కష్టపడాల్సి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే జపాన్, చైనా వంటి దేశాల్లో రోబోలను నిర్మాణ పనులలో ఉపయోగిస్తున్నారు. ఇవి మనుషుల కంటే వేగంగా గోడ కట్టేస్తున్నాయి, ఫినిషింగ్ కూడా ఇచ్చేస్తున్నాయి. నిర్మాణ పరిశ్రమలో రోబోలు గణనీయమైన మార్పులు తెస్తున్నాయనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. చైనాలో కొన్ని రోబోలను రాత్రి సమయంలో గ్యాస్ స్టేషన్‌లలో సేవలకు నియమించారు. ఇవి కస్టమర్లకు కావాల్సిన సేవలను అందిస్తున్నాయి. రాత్రి సమయంలో మనుషులు పని చేయడం కొంత కష్టమే. కానీ రోబోలు మాత్రం విశ్రాంతి తీసుకోకుండా.. పనిచేస్తూ ముందుకు సాగుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణలోనూ.. సూచిక బోర్డులను వేయడంలోనూ రోబోలు పనిచేస్తున్నాయి. ఇప్పటికే విమానాశ్రయాలు, హోటల్స్ లేదా రెస్టారెంట్లలో.. రోబోలనే ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. మనుషుల స్థానంలో ఇవి పనిచేస్తూ.. నిర్విరామంగా సేవలందిస్తున్నాయి. ఫ్యాక్టరీలో సర్వీసింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ వంటి పనుల్లో కూడా రోబోల వినియోగం ఎక్కువగానే ఉంది. ఎలక్ట్రిక్ సమస్యలను క్లియర్ చేయడంలో కూడా రోబోలు పాత్ర ప్రశంసనీయం. హై వోల్టేజ్ పవర్ మరమ్మత్తుల సమయంలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈ రంగంలో రోబోలను ఉపయోగించడం వల్ల.. ప్రాణహాని ఉండదు. అంతే కాకుండా పని కూడా వేగవంతం అవుతుంది. మొత్తం మీద ప్రతి రంగంలోనూ మాయ చేస్తున్నట్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.

## నా కొడుకు చావుకు గూగుల్, ఏఐ కంపెనీలే కారణం: కోర్టు మెట్లెక్కిన తల్లి




టెక్నాలజీ వల్ల లాభాలు ఎక్కువగా ఉన్నప్పటికీ.. అప్పుడప్పుడు నష్టాలను కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆల్ఫాబెట్‌కు చెందిన గూగుల్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ అయిన క్యారెక్టర్. ఏఐ తన కొడుకు ఆత్మహత్యకు కారణమైందని ఓ తల్లి కోర్టు మెట్లెక్కింది. అమెరికాలోని ఫ్లోరిడా ప్రాంతానికి చెందిన మెగన్ గార్సియా.. తన 14 ఏళ్ల కొడుకు 'సెవెల్ సెట్జర్' ఫిబ్రవరిలో ఆత్మహత్య చేసుకోవడానికి ముందు ఏఐ చాట్‌బాట్‌తో చాటింగ్ చేసినట్లు పేర్కొంది. పిల్లల మానసిక బాధ లేదా ప్రవర్తన నుంచి బయట పడేయడంలో ఏఐ విఫలమైందని ఆ మహిళ ఆరోపించింది. ఏఐ చాట్‌బాట్ పట్ల ఒక యువకుడు ఎంతగానో మక్కువ పెంచుకున్నాడనే దానివల్ల అతను ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే చాట్‌బాట్‌ల అవుట్‌పుట్ రాజ్యాంగబద్ధంగా ఉన్న స్వేచ్ఛా వాక్ స్వాతంత్ర్యాన్ని కలిగి ఉన్నందున కేసును కొట్టివేయాలని గూగుల్, ఏఐ సంస్థ విజ్ఞప్తి చేశాయి. అయితే దీనిపై యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి అన్నే కాన్వే ఏకీభవించలేదు. అంతే కాకుండా కంపెనీ తప్పకుండా జవాబుదారీతనంతో ఉండాలని పేర్కొన్నారు. ఏఐ చాట్‌బాట్ ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తుంది. అయితే అడిగే ప్రశ్న మంచిదా?, ప్రమాదాన్ని కలిగిస్తుందా? అనే విషయం ఏఐ గుర్తించడం లేదు. ఒక వ్యక్తి ఎలా చనిపోవాలి అని అడిగితే.. దానికి కూడా తనదైన రీతిలో సమాధానం చెబుతుంది. మానసిక బాధతో ఉన్న వ్యక్తులు ఏఐను ఒక ఫ్రెండ్ లేదా అంతకంటే ఎక్కువే అనుకుంటారు. అలాంటి సమయంలో ఏఐ ఇచ్చే సలహాలు ప్రమాదానికి కారణమవుతున్నాయి. కాబట్టి ప్రశ్న ఎలాంటిదో.. ముందు ఏఐ దానిని తప్పకుండా గమనించేలా కంపెనీలు కూడా సవరణలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL





## పాక్ ఆర్మీ చీఫ్ మునీర్‌పై జైశంకర్ సంచలన ఆరోపణ

**ఢిల్లీ:** దాయాది దేశం పాకిస్తాన్‌పై భారత విదేశాంగమంత్రి జైశంకర్ సంచలన ఆరోపణలు చేశారు. పహల్గాం దాడితో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు సంబంధం ఉందని అన్నారు. పహల్గాం దాడికి పాకిస్తాన్ నేతల జిహాదీ మైండ్‌సెట్ కారమంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ డెన్మార్క్, నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా తాజాగా జైశంకర్ మీడియాతో మాట్లాడుతూ..'కాల్పుల విరమణ ఒప్పందంపై భారత్, పాక్ మధ్య మాత్రమే చర్చలు జరిగాయి. ఈ ఒప్పందంపై భారత్, పాక్ కలిసి చర్చించుకున్నాయి. ఆపరేషన్ సిందూర్ గురించి భారత్ అనేక దేశాలకు సమాచారం ఇచ్చిందని, అందులో అమెరికా కూడా ఉందని స్పష్టం చేశారు. అయితే, కాల్పుల విరమణ ఒప్పందం చేసింది తానేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో పహల్గాం దాడితో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు సంబంధం ఉంది అని చెప్పుకొచ్చారు. అలాగే, కశ్మీర్ భారతదేశంలో భాగమే. ఏ దేశం కూడా తమ భూభాగంలో కొంత భాగం గురించి చర్చించదు. కశ్మీర్‌లోని ఒక ప్రాంతం మాత్రమే పాకిస్తాన్ పరిధిలో ఉంది. వారు ఎప్పుడు దానిని ఖాళీ చేస్తారో అనే విషయమై.. మేము వారితో చర్చించాలనుకుంటున్నాము అని అన్నారు. మరోవైపు.. పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్‌కు పదోన్నతి ఇవ్వడంపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందించారు. ఆసిఫ్ మునీర్‌కు ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి ఇవ్వడమనేది పూర్తిగా తన నిర్ణయమేనని షరీఫ్ వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఆపరేషన్ సిందూర్‌ను ఎదుర్కోవడంలో మునీర్ వైఫల్యం చెందినా ప్రమోషన్ ఇచ్చారని సోషల్ మీడియాలో ట్రోల్స్ వెల్లువెత్తుతున్నాయి.

## హద్దు దాటారు.. తమిళనాడులో ఈడీ సోదాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం



**ఢిల్లీ:** తమిళనాడులో లిక్కర్ స్కాం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈడీ హద్దులు దాడి వ్యవహరించిందని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి వ్యాఖ్యలు చేశారు. దేశంలోని సమాఖ్య వ్యవస్థను ఈడీ ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఇటీవల తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్‌లో ఈడీ సోదాలను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై నేడు సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. సిబల్ వాదనలు వినిపిస్తూ.. 201421 వరకు రాష్ట్ర ప్రభుత్వమే అవినీతి ఆరోపణలపై 41 ఎఫ్ఐఆర్లు నమోదు చేసింది. కానీ, ఈడీ 2025లో టాస్మాక్ హెడ్ క్వార్టర్లలో సోదాలు చేసి ఉద్యోగుల ఫోన్లు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకుందన్నారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి ధర్మాసనం స్పందిస్తూ.. వ్యక్తులపైన కేసు రిజిస్టర్ చేయవచ్చు కానీ.. మొత్తం కార్పొరేషన్‌ను దీనికి సంబంధం ఏమిటి? అని ప్రశ్నించింది. ఈడీ హద్దులు దాడి వ్యవహరించింది. దేశంలోని సమాఖ్య వ్యవస్థను ఈడీ ఉల్లంఘిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. అనంతరం, తమిళనాడు లిక్కర్ స్కాం కేసులో ఈడీ దర్యాప్తుపై సుప్రీంకోర్టు స్టే విధించింది.

ఇదిలా ఉండగా.. తమిళనాడులో లిక్కర్ స్కాం కేసులో 1,000 కోట్లకు పైగా ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఈడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు తమిళనాడులో రాజకీయ గందరగోళాన్ని సృష్టించింది. తమిళనాడులో మద్యం విక్రయాలపై పూర్తి గుత్తాధిపత్యం కలిగిన రాష్ట్ర ప్రభుత్వ సంస్థ TASMAC, రాష్ట్ర ఆదాయంలో గణనీయమైన భాగం (సంవత్సరానికి దాదాపు రూ. 45,000 కోట్లు) సమకూరుస్తుంది. ఇది రాష్ట్రంలో 4,700కు పైగా రిటైల్ షాపుల ద్వారా మద్యం పంపిణీ చేస్తుంది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రకారం.. TASMAC కార్యకలాపాలలో బహుళ అవకతవకలు జరిగాయి. ఇందులో టెండర్ మానిప్యులేషన్, అక్రమ నగదు లావాదేవీలు, రూ. 1,000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపించింది. కాగా ఇటీవల ఈ కేసులో భాగంగా టాస్‌మార్క్ అధికారుల ఇళ్లు, ఆఫీస్‌లలో ఈడీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. దీంతో ఈడీ అధికారుల తీరుకు వ్యతిరేకంగా TASMAC అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## ఎమ్మెల్యే ఆఫీసులో అత్యాచారపర్వం



**యశవంతపుర(కర్ణాటక):** మహిళను వివస్త్రను చేసి సహచరులతో అత్యాచారం చేయించారని బెంగళూరు రాజరాజేశ్వరినగర బీజేపీ ఎమ్మెల్యే మునిరత్నపై ఎఫ్ఐఆర్ నమోదైంది. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎమ్మెల్యే మునిరత్న, సహచరులు వసంత్, చెన్నకేశవ, కమల్‌పై అత్యాచారం కేసును ఆర్ఎంసీ యార్డ్ పోలీసులు నమోదు చేశారు. 2023లో ముగ్గురు వ్యక్తులు అత్యాచారం చేసినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఎమ్మెల్యే ఆఫీసులోనే అత్యాచారానికి పాల్పడారు. దీనితో పాటు అంటువ్యాధి సోకేలా వైరస్ ఇంజక్షన్ వేశారు. దీనివల్ల నాకు జబ్బు సోకిందని ఫిర్యాదులో తెలిపింది. పలు రకాలుగా అసభ్యంగా ప్రవర్తించారు అని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగినదానిని ఏకరువు పెట్టారు.

**ఫిర్యాదులో ఏముంది?**

ఆమె ఫిర్యాదులో తెలిపిన మేరకు.. నేను బీజేపీ మహిళ కార్యకర్తగా పని చేస్తున్నాను. మొదట రాజు అనే వ్యక్తిని పెళ్లి చేసుకొని విడిపోయా, తరువాత జగదీశ్ అనే వ్యక్తిని వివాహం చేసుకొని జీవిస్తున్నా. 2023లో ఎ1 నిందితుడు మునిరత్న నాపై పీణ్య పోలీసులచే వ్యభిచారం కేసు పెట్టించి అరెస్ట్ చేసి జైలుకు పంపారు. జైలు నుంచి విడుదలైన తరువాత మునిరత్న సహచరులు, నిందితులు నందినిలేఔట్‌కు వసంత్, చన్నకేశవ, కమల్‌తో కలిసి ఆశ్రయనగరకు చెందిన సునీతబాయి ద్వారా నాపై ఆర్ఎంసీ యార్డ్ పోలీసుస్టేషన్‌లో హత్యయత్నం కేసును నమోదు చేసి మళ్లీ జైలుకు పంపారు. 2023 జూన్ 11న నా ఇంటికి వచ్చి కేసులను మునిరత్న వాపస్ తీసుకొంటారని చెప్పారు. యశవంతపుర జేపీ పార్క్ వద్దనున్న ఎమ్మెల్యే ఆఫీసుకు రావాలని పిలుచుకెళ్లారు, ఆఫీసులో లైంగికదాడి చేశారు, తరువాత నా ముఖంపై మూత్రం పోశారని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. ఎవరికైనా చెబితే కుటుంబాన్ని హత్య చేస్తామని బెదిరించి మళ్లీ ఇంటి వద్ద వదిలిపెట్టారు అని తెలిపింది. ఆమె ఫిర్యాదుపై ఆర్ఎంసీ యార్డ్ పోలీసులు విచారణ చేపట్టారు.

## యూపీలో విషాదం.. నదిలో మునిగి నలుగురు బాలికలు మృతి



**ప్రతాప్‌గఢ్:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. నదిలో మునిగి నలుగురు బాలికలు మృతి చెందారు. మృతుల్లో ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. ఒండ్రు మట్టి కోసం బకులాహి నదిలోకి దిగిన బాలికలు మునిగిపోయారు. మృతులను స్వాతి(13), సంధ్య(11), చాందిని(6), ప్రియాన్షి(7)గా పోలీసులు గుర్తించారు. జిల్లా ప్రధాన కేంద్రం నుంచి 70 కి.మీ దూరంలో ఉన్న కుందా పోలీస్ స్టేషన్ పరిధిలోని చేతిసింగ్ కా పూర్వా గ్రామంలో ఈ సంఘటన జరిగిందని అదనపు పోలీసు సూపరింటెండెంట్ (పశ్చిమ) సంజయ్‌రాయ్ తెలిపారు. తమ ఇళ్లలో సాంప్రదాయ పద్ధతిలో తమ వంటగది, గోడలకు మట్టిని పూయడానికి బాలికలు నది నుంచి మట్టిని సేకరించడానికి వెళ్లారు. నది ఒడ్డున తవ్వుతుండగా, బాలికలు లోతైన నీటిలోకి వెళ్లి మునిగిపోయారు. స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని బాలికలను బయటకు తీశారు.. కానీ అప్పటికే ఆ నలుగురూ బాలికలు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి పంపించారు.

## రన్యారావుకు హోంమంత్రి పెళ్లి గిఫ్ట్ ఇచ్చారు..

### ఈడీ రైడ్స్‌పై డిప్యూటీ సీఎం డీకే శివ కుమార్



**బెంగళూరు:** రన్యారావు గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రోజుకో అంశం వెలుగులోకి వస్తోంది. రన్యారావుకు కర్ణాటక హోం మంత్రి జీ.పరమేశ్వరకు చెందిన విద్యాసంస్థలకు మధ్య ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. విద్యాసంస్థలపై దాడులు జరిపారు. అయితే ఈ దాడులపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. ఈడీ దాడులు జరిపిన నేపథ్యంలో డీకే శివకుమార్.. జీ పరమేశ్వరను పరామర్శించారు. అనంతరం, డీకే శివకుమార్ మీడియాతో మాట్లాడారు. పరమేశ్వర.. రన్యారావుకు పెళ్లికి గిఫ్ట్ ఇచ్చారట. ఇందులో తప్పేముంది. నటికి గిఫ్ట్ ఇచ్చిన విషయాన్ని ఆయనే స్వయంగా నాకు చెప్పారు. రన్యారావుది పెళ్లి కార్యక్రమం. ప్రజాజీవితంలో ఉన్నం. విద్యా సంస్థల్ని నడుపుతాం. తెలిసిన వారికి గిఫ్టులు ఇస్తుంటాం. వాటి ఖరీదు. ఒక్క రూపాయి, పది రూపాయలు, పది లక్షలు, ఐదు లక్షలు ఉండొచ్చు. అలాగే ఆయన (పరమేశ్వర)కూడా రన్యారావు పెళ్లి కానుకగా ఒక గిఫ్ట్ ఇచ్చారు. ఇందులో తప్పేముంది' అని అన్నారు. రన్యారావు గోల్డ్ స్మగ్లింగ్ వంటి చర్యల్ని తాము సమర్థించబోమన్నారు. డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలపై పరమేశ్వర స్పందించారు. ఆయన చేసిన వ్యాఖ్యలపై ఆయననే అడగండి' అని వ్యాఖ్యానించారు.



మహా పత్రిక

WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | శుక్రవారం, హైదరాబాద్ | 23-05-2025



ANN తెలుగు

# వైభవంగా నిశ్శబ్ద ప్రేమ ట్రైలర్ లాంచ్ ఈవెంట్



పలు సూపర్ హిట్ సినిమాలు, వెబ్ సిరీస్ లతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరో శ్రీరామ్. ఆయన నటించిన కొత్త సినిమా "నిశ్శబ్ద ప్రేమ". ఈ చిత్రంలో ప్రియాంక తిమ్మేష్ హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమాను సెలబ్రైట్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత కార్తికేయన్. ఎస్ నిర్మించారు. లవ్ అండ్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా దర్శకుడు రాజ్ దేవ్ రూపొందించారు. "నిశ్శబ్ద ప్రేమ" సినిమా ఈ నెల 23న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్, సాంగ్ లాంఛ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్, నిర్మాత చింతపల్లి రామారావు నిర్మాత రాజేశ్ పుత్ర, డిస్ట్రిబ్యూటర్ సుబ్బారెడ్డి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్ ట్రైలర్ లాంఛ్ చేయగా, డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ సాంగ్ విడుదల చేశారు ఈ సందర్భంగా డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ "నిశ్శబ్ద ప్రేమ" చిత్రంతో మా పరిటాల రాంబాబు డిస్ట్రిబ్యూటర్ గా మారడం సంతోషంగా ఉంది. తమిళంలో ఈ సినిమా పెద్ద సక్సెస్ సాధించింది. 50 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు చేసింది. లవ్ రొమాంటిక్ థ్రిల్లర్ గా తెలుగు ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకుంటుందని నమ్ముతున్నా. హీరో శ్రీరామ్ మరో మంచి మూవీతో మన ముందుకు రాబోతున్నారు. "నిశ్శబ్ద ప్రేమ" సినిమా విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు. హీరో శ్రీరామ్ మాట్లాడుతూ "నిశ్శబ్ద ప్రేమ" సినిమా ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కు వచ్చి సపోర్ట్ చేస్తున్న ప్రసన్నకుమార్ గారికి, వీరశంకర్ గారికి, రామారావు గారికి ఇతర గెస్ట్ లకు థ్యాంక్స్. లవ్ స్టోరీలో థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కలిపిన గ్రిప్పింగ్ మూవీ ఇది. ఏమాత్రం మిమ్మల్ని నిరాశపర్చదు. అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది. ఇలాంటి టీమ్ తో వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. తమిళంలో హిట్ అయిన తర్వాత కూడా ఎంతో ప్రయాసపడి తెలుగులోకి ఈ చిత్రాన్ని తీసుకొస్తున్నారు మా ప్రొడ్యూసర్, డైరెక్టర్. వారికి థ్యాంక్స్ చెబుతున్నా. మంచి సినిమాకు భాషా హద్దులు లేవు. ఏ భాషలోని సినిమా అయినా కంటెంట్ ఉంటే మరో చోట తప్పకుండా ఆదరణ పొందుతుంది. "నిశ్శబ్ద ప్రేమ" సినిమా సక్సెస్ మీద కూడా అలాంటి నమ్మకమే మా అందరికీ ఉంది. అన్నారు.



# 'థగ్ లైఫ్' నాయకుడు కంటే బిగ్గర్ హిట్ అవుతుంది

## మీడియా మీట్‌లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్

ఈ సంవత్సరం భారత సినీప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో "థగ్ లైఫ్" ఒకటి. కమల్ హాసన్ హీరోగా, లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ హైఓక్టేన్ గ్యాంగ్‌స్టర్ డ్రామా జూన్ 5న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. త్రిష, శింబు కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్ గా సెన్సేషన క్రియేట్ చేసింది. హీరో నితిన్ ఫాదర్ ఎన్ సుధాకర్ రెడ్డి శ్రేష్ఠ్ మూవీస్ ద్వారా ఈ సినిమా తెలుగులో విడుదల కానుంది. గతంలో విక్రమ్, అమరన్ లాంటి బ్లాక్‌బస్టర్లు అందించిన ఈ సంస్థ ఇప్పుడు 'థగ్ లైఫ్' భారీగా విడుదల చేయబోతోంది. ఈ రోజు మేకర్స్ మీడియా మీట్ నిర్వహించారు. మీడియా మీట్ లో యూనివర్సల్ హీరో కమల్ హాసన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఒక దర్శకుడిగా మణిరత్నం గారు నాయకుడు సినిమాతో ఎలా అయితే అందరినీ సర్ప్రైజ్ చేశారో.. థగ్ లైఫ్ తో కూడ ఆయన ఆడియన్స్ ని సర్ప్రైజ్ చేయబోతున్నారు. నన్ను ద్రోణాచార్యతో పోల్చారు. కానీ నేను ద్రోణాచార్యుని కాదు. నేను ఇంకా విద్యార్థినే. ఒకరికి నేర్పాలంటే మన ముందు నేర్చుకోవాలి. నేను ఇంకా నేర్చుకుంటూనే ఉన్నాను. మీరు కూడా నాతో పాటు కలిసి నేర్చుకోండి. నేను మణిరత్నం గారి సినిమాలో యాక్ట్ చేయను, జస్ట్ బిహేవ్ చేస్తాను. మేమంతా సినిమా అభిమానులం. సినిమాని ఎప్పుడు కూడా భుజాలపై మోస్తాం. నాజర్ గారు ఆల్‌రౌండర్. మేము ఎప్పటినుంచో జర్నీ చేస్తున్నాం. ఇంద్రుడు చంద్రుడు సినిమాకి తనికెళ్ల భరణి గారు రాయాల్సింది. కానీ అది కుదరలేదు. ఆయనతో కలిసి మరింత ప్రయాణం చేయాలని ఉంది. ఆయన ఇంకా ఎక్కువ రాయాలని కోరుకుంటున్నాను. శింబు చైల్డ్ వుడ్ నుంచి నేను తన సినిమాలు చూస్తూ ఉన్నాను. నేను కూడా చైల్డ్ యాక్టర్ నుంచి జర్నీ స్టార్ట్ చేశాను. అందుకే మేము ఎంతో కనెక్ట్ అయ్యాం. ఏదైనా సినిమానే మాకు నేర్పింది. నేను అందుకే ఒక సినిమా విద్యార్థిగానే నన్ను నేను చెప్పుకుంటాను. నేను మనసుపెట్టి చేసిన ప్రతి సినిమా గొప్ప విజయాన్ని సాధించింది. థగ్ లైఫ్ మనసుపెట్టి చేసిన సినిమా. అభిరామి మళ్ళీ ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉంది. ఇది ఒక ఫెంటాస్టిక్స్ టీం తో చేసిన సినిమా.

# మాతృమూర్తి ముఖ్య అతిథిగా వైభవంగా ప్రి-రిలీజ్ వేడుక!

తమకు జన్మనిచ్చి, పెంచి పెద్ద చేసి ప్రయోజకుల్ని చేయడమే కాకుండా... కార్పొరేట్ ఉద్యోగాలను వదిలిపెట్టి, సినిమా రంగంలో తమ ఉనికిని చాటుకోవాలన్న తమ తపనను కూడా ప్రోత్సహించిన తమ మాతృమూర్తిని సాదరంగా సత్కరించుకున్నారు "దర్శక హీరో ద్వయం" సాత్విక్ రుత్విక్!! విద్యాధికులైన ఈ సోదరుల్లో.. తమ్ముడు సాత్విక్ దర్శకుడిగా అన్నయ్య రుత్విక్ హీరోగా పరిచయమవుతూ... తల్లి రమాదేవి నిర్మాతగా రమాదేవి ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కిన క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ "వైభవం" ఈ శుక్రవారం (మే 23) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్, ప్రసాద్ ల్యాబ్ లో నిర్వహించిన "వైభవం" ప్రి రిలీజ్ వేడుకలో... తమ మాతృమూర్తి రమాదేవిని సాదరంగా సత్కరించుకున్నారు హీరో రుత్విక్ డైరెక్టర్ సాత్విక్. అంతేకాదు తమ మాతృమూర్తే ముఖ్య అతిథిగా వేడుకను నిర్వహించుకున్నారు!! "చిన్నప్పటి నుంచి... చదువులో, ఆటపాటల్లో అన్నిటా ముందుండి, మంచి ఉద్యోగాలు సంపాదించుకుని, తనకు ఎనలేని పుత్రోత్సాహం పంచి.. తమ ప్యాషన్ కోసం ఉద్యోగాలు విడిచిపెట్టి.. "వైభవం" చిత్రంతో సినిమా రంగ ప్రవేశం చేస్తున్న తన బిడ్డలు... ఈ రంగంలోనూ విజయబావుటా ఎగురవేస్తారనే నమ్మకం తనకుందని" అన్నారు స్వతహా లాయర్ అయిన రమాదేవి. "తమ మాతృమూర్తి తమ మీద పెట్టుకున్న నమ్మకం వమ్ము కాదని, "వైభవం" చిత్రం తమకు సినిమా రంగంలోనూ మంచి ఆరంభం ఇస్తుందని" హీరో రుత్విక్, దర్శకుడు సాత్విక్ పేర్కొన్నారు. ఇంటిల్లిపాదీ కలిసి చూసి ఆస్వాదించతగ్గ చిత్రంగా మలిచిన "వైభవం" ఈనెల 23, శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వస్తోందని, కుటుంబ విలువలతోపాటు... మానవతా విలువలు, భావోద్వేగాలు, సునిశిత హాస్యం కలగలిసిన ఈ చిత్రానికి అన్ని వర్గాల వారు పట్టం కడతారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ఈ చిత్రంతో తెలుగులో ఎంట్రీ ఇస్తుండడం గర్వంగా ఉందని హీరోయిన్ ఇక్రా ఇద్రిసి అన్నారు. ఈ వేడుకలో ఈ చిత్రంలో ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన కె.ఎల్.ఎన్, అనంత్, కూడా పాల్గొని.. "వైభవం" చిత్రంలో నటించే అవకాశం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు!!





# క్రీడా వార్తలు | SPORTS NEWS




# మార్ష్ సూపర్ సెంచరీ.. గుజరాత్‌పై లక్నో విజయం

ఐపీఎల్ 2025లో లక్నోసూపర్ జెయింట్స్ ఎట్టకేలకు మరో విజయాన్ని నమోదు చేసింది. ఈ మెగా ఈవెంట్ లో భాగంగా గురువారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 33 పరుగుల తేడాతో లక్నో విజయం సాధించింది. 236 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన గుజరాత్.. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 202 పరుగులకు పరిమితమైంది. టైటాన్స్ బ్యాటర్లలో షారుఖ్ ఖాన్(57) టాప్ స్కోరర్‌గా నిలవగా.. షెర్ఫన్ రూథర్‌ఫర్డ్(38), బట్లర్(33), శుబ్‌మన్ గిల్(35) తమవంతు ప్రయత్నం చేశారు. లక్నో బౌలర్లలో విలియం ఓ రూర్క్ మూడు వికెట్లు పడగొట్టగా.. బదోని రెండు, ఆకాష్ మహారాజ్ సింగ్, అవేష్ ఖాన్ తలా వికెట్ సాధించారు.

**మార్ష్ సూపర్ సెంచరీ..**

ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోర్ సాధించింది. లక్నో బ్యాటర్లలో మిచెల్ మార్ష్ సూపర్ సెంచరీతో చెలరేగాడు. 64 బంతులు ఎదుర్కొన్న మార్ష్.. 10 ఫోర్లు, 8 సిక్స్‌లతో 117 పరుగులు చేశాడు. అతడితో పాటు నికోలస్ పూరన్(56), మార్‌క్రమ్(36) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. గుజరాత్ బౌలర్లలో అర్షద్ ఖాన్, సాయి కిషోర్ తలా వికెట్ సాధించారు.



# టీమిండియా బౌలర్లకు వార్నింగ్..

# సెంచరీతో చెలరేగిన డకెట్



టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ముందు జస్ప్రీత్ బుమ్రా అండ్ కోకు ఇంగ్లండ్ స్టార్ ఓపెనర్ బెన్ డకెట్ హెచ్చరికలు జారీ చేశాడు. నాటింగ్‌హామ్ వేదికగా జింబాబ్వేతో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో డకెట్ అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. తొలి ఇన్నింగ్స్‌లో వన్డేను తలపిస్తూ తన ఐదో టెస్టు సెంచరీ మార్క్‌ను డకెట్ అందుకున్నాడు. 134 బంతులు ఎదుర్కొన్న డకెట్.. 20 ఫోర్లు, 2 సిక్స్‌లతో 140 పరుగులు చేసి ఔటయ్యాడు. జాక్ క్రాలీతో కలిసి తొలి వికెట్‌కు 235 పరుగుల భాగస్వామ్యాన్ని డకెట్ నెలకొల్పాడు. ఇక మొదటి ఇన్నింగ్స్‌లలో ఇంగ్లండ్ భారీ స్కోర్ దిశగా దూసుకెళ్తోంది. స్టోక్స్ సేన తమ మొదటి ఇన్నింగ్స్‌లో 63 ఓవర్లకు వికెట్ నష్టానికి 359 పరుగులు చేసింది. క్రీజులో జాక్ క్రాలీ(121), ఓలీ పోప్(79) ఉన్నారు. కాగా ఈ ఏకైక మ్యాచ్ తర్వాత ఇంగ్లండ్ జట్టు భారత్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్ కోసం ఇంకా ఇరు దేశాల క్రికెట్ బోర్డులు తమ జట్లను ప్రకటించలేదు. భారత జట్టును మే 24న బీసీసీఐ ప్రకటించే అవకాశముంది.

**జింబాబ్వేతో ఏకైక టెస్టుకు ఇంగ్లండ్ తుది జట్టు**

జాక్ క్రాలే, బెన్ డకెట్, జో రూట్, ఓల్లీ పోప్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జామీ స్మిత్ (వికెట్ కీపర్), గస్ అట్కిన్సన్, సామ్యూల్ జేమ్స్ కుక్, జోష్ టంగ్, షోయబ్ బషీర్

# చరిత్ర సృష్టించిన నికోలస్ పూరన్..

# ఐపీఎల్ హిస్టరీలోనే



ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ నికోలస్ పూరన్ తన ఫామ్‌ను తిరిగి అందుకున్నాడు. అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో మెరుపు హాఫ్ సెంచరీతో పూరన్ చెలరేగాడు. ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్ వచ్చిన పూరన్.. ప్రత్యర్థి బౌలర్లను ఊతికారేశాడు. కేవలం 24 బంతులు మాత్రమే ఎదుర్కొన్న పూరన్..4 ఫోర్లు, 5 సిక్స్‌లతో 56 పరుగులు చేశాడు. ఈ క్రమంలో పూరన్ ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఒక ఐపీఎల్ సీజన్‌లో 25 లేదా అంతకంటే తక్కువ బంతుల్లో అత్యధిక సార్లు 50 పరుగులు చేసిన ప్లేయర్‌గా పూరన్ చరిత్ర సృష్టించాడు. ఇంతకుముందు ఈ రికార్డు సన్‌రైజర్స్ హైదరాబాద్ స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ పేరిట ఉండేది. ఐపీఎల్ 2024 సీజన్‌లో హెడ్ నాలుగు సార్లు 25 లేదా అంతకంటే తక్కువ బంతుల్లో తన ఫిఫ్టీ మార్క్‌ను అందుకున్నాడు. తాజా హాఫ్ సెంచరీతో హెడ్ రికార్డును పూరన్ బ్రేక్ చేశాడు. ఇక ఈ ఏడాది సీజన్‌లో ఇప్పటివరకు 13 మ్యాచ్‌లు ఆడిన పూరన్.. 46.45 సగటుతో 511 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోర్ సాధించింది. లక్నో బ్యాటర్లలో మిచెల్ మార్ష్ సూపర్ సెంచరీతో చెలరేగాడు. 64 బంతులు ఎదుర్కొన్న మార్ష్.. 10 ఫోర్లు, 8 సిక్స్‌లతో 117 పరుగులు చేశాడు.

# అతడొక అద్భుతం..

## ఇంగ్లండ్ టూర్‌కు సెలక్ట్ చేయండి

భారత్‌ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆరంభానికి ఇంకా నాలుగు వారాల సమయం మాత్రమే మిగిలింది. ఈ సిరీస్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య తొలి టెస్టు లీడ్స్ వేదికగా జూన్ 20 నుంచి 24 వరకు జరగనుంది. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ 202527 సైకిల్‌లో భాగంగా ఈ సిరీస్ జరగనుంది. అయితే ఇంగ్లండ్ టూర్‌కు ఇంకా భారత జట్టును బీసీసీఐ ఖారారు చేయలేదు. క్రికెట్ వర్గాల సమాచారం ప్రకారం.. మే 24న భారత జట్టును బీసీసీఐ ప్రకటించే అవకాశముంది. అయితే ఈ సిరీస్‌కు టీమిండియాను ఎంపిక చేయడం సెలక్టర్లకు బిగ్ ఛాలెంజ్ వంటిదే అని చెప్పాలి. ఇందుకు ఈ కీలక పర్యటనకు ముందు రెగ్యూలర్ కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లి టెస్టులకు వీడ్కోలు పలికారు. దీంతో వారిద్దరూ స్థానాలను భర్తీ చేసే పనిలో సెలక్టర్లు ఉన్నారు. ఈ పర్యటనలో భారత టెస్టు జట్టులో కొన్ని కొత్త ముఖాలను చూసే అవకాశముంది. సాయిసుదర్శన్, అర్షదీప్ సింగ్‌లు టీమిండియా తరపున టెస్టు అరంగేట్రం చేయడం దాదాపు ఖాయమైంది. ఈ నేపథ్యంలో భారత సెలక్టర్లకు హర్యానా స్పీడ్ స్టార్ అన్షుల్ కాంబోజ్‌ను ఇంగ్లండ్ టూర్‌కు ఎంపిక చేయాలని చెన్నైసూపర్ కింగ్స్ హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ సూచించాడు. ఐపీఎల్



2025 సీజన్‌లో కాంబోజ్ సీఎస్‌కే తరపున ఆడుతున్నాడు. "కాంబోజ్ అద్భుతమైన బౌలర్. అతడు గంటకు 138139 కి.మీ వేగంతో బౌలింగ్ చేయగలడు. అతడు తన పేస్ బౌలింగ్‌తో బ్యాటర్లను బోల్తా కొట్టించగలడు. కాంబోజ్ వేసే బంతులు ఎల్లప్పుడూ చేతి గ్లౌవ్స్ దగ్గరగా వెళ్తూ ఉంటాయి. దీంతో బ్యాటర్లు వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. హైట్ ఎక్కువగా ఉండడంతో బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలడు. ఫ్లాట్ వికెట్లపై కూడా అతడు అద్భుతంగా బౌలింగ్ చేయగలడు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో ఫ్లాట్ వికెట్లపై ఎలా రాణించాడో చూశాము. కొంచెం సీమ్, స్వింగ్ ఉన్న పరిస్థితుల్లో ఇంకా బాగా రాణిస్తాడు. కాబట్టి ఇంగ్లండ్‌కు వెళ్లే భారత జట్టులో అతడు ఉంటాడని ఆశిస్తున్నానని" ఫ్లెమింగ్ పేర్కొన్నాడు.

# ఆర్సీబీలోకి పవర్ హిట్టర్

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (RCB) జట్టులోకి కొత్త ఆటగాడు చేరాడు. ఇంగ్లండ్ బ్యాటర్ జేకబ్ బెతెల్ (Jacob Bethel) స్థానాన్ని యాజమాన్యం న్యూజిలాండ్ స్టార్ టిమ్ సీఫర్ట్ (Tim Seifert)తో భర్తీ చేసింది. ఇందుకు సంబంధించి ఐపీఎల్ గురువారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. కాగా 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో ఐపీఎల్ 2025 వారం పాటు వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మే 17 నుంచి లీగ్ పునః ప్రారంభమైంది. అయితే, మధ్యలో విరామం వచ్చిన కారణంగా మే 25న జరగాల్సిన ఫైనల్.. జూన్ 3కు షెడ్యూల్ అయింది. ఈ నేపథ్యంలో జాతీయ జట్టు విధుల దృష్ట్యా పలు ఫ్రాంచైజీలకు చెందిన విదేశీ ఆటగాళ్లు ప్లే ఆఫ్స్ మ్యాచ్‌లకు దూరం కానున్నారు. జేకబ్ బెతెల్ కూడా ఈ జాబితాలో ఉన్నాడు. ఇంగ్లండ్ జట్టుతో చేరే క్రమంలో అతడు ఆర్సీబీని వీడనున్నాడు. మే 24న అతడు స్వదేశానికి వెళ్లనున్నాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ ముగిసిన తర్వాత జేకబ్ బెతెల్ ఆర్సీబీని వీడనున్నాడు. ఈ క్రమంలో అతడి స్థానాన్ని కివీస్ వికెట్ కీపర్ బ్యాటర్ టిమ్



సీఫర్ట్‌తో ఆర్సీబీ భర్తీ చేసింది. కాగా న్యూజిలాండ్ తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో 66 మ్యాచ్‌లు ఆడిన టిమ్ సీఫర్ట్ 1540 పరుగులు సాధించాడు. అతడి ఖాతాలో పది అర్ధ శతకాలు ఉండగా.. అత్యధిక స్కోరు 97. కాగా టిమ్ సీఫర్ట్ రూ. 2 కోట్ల ధరతో ఆర్సీబీలో చేరనున్నాడు. మే 24 నుంచి అతడు జట్టుకు అందుబాటులోకి వస్తాడు. కాగా జేకబ్ బెతెల్ ఆర్సీబీ తరపున ఈ సీజన్‌లో కేవలం రెండు మ్యాచ్‌లు ఆడి 67 పరుగులు సాధించాడు. ఇందులో ఓ అర్ధ శతకం (55) ఉండటం విశేషం. మరోవైపు ఆర్సీబీకి ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com